


అర్జున్ సమాచారం
PRGI NO: TGTEL/25/A5314
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్




నల్లగొండ హైదరాబాద్ రంగారెడ్డి | epaper.arjun saamaachaaram.com | ఆదివారం 05, జులై 2026 | సంపుటి :1 సంచిక : 184 | పేజీలు : 8 , వెల.2.00



2

## 'రూ.2000 దాటాల్సిన ఎల్పీజీ సిలిండర్ రూ. 950కే ఇచ్చాం' : ప్రధాని మోదీ

రాజస్థాన్‌లో జరిగిన ఒక భారీ బహిరంగ సభను ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు. అంతర్జాతీయంగా తీవ్ర ఇంధన సంక్షోభం ఉన్నప్పటికీ.. నిరంతరాయంగా ఇంధన సరఫరాను కొనసాగిస్తూ, దేశ ప్రయోజనాలను కాపాడామని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ దేశాల్లో ఎదురైన చమురు సంక్షోభాన్ని ప్రస్తావిస్తూ ప్రధాని మోదీ ఇలా అన్నారు: "ప్రపంచవ్యాప్తంగా ముడిచమురు ధరలు విపరీతంగా పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో డీజిల్ ధరలు 40 శాతం వరకు పెరిగాయి. అయినప్పటికీ భారత్‌పై ఆ ప్రభావం పడకుండా చూశాం. దేశంలో పెట్రోల్ కొరత రాకుండా అడ్డుకున్నాం. ఇంధన కొరతపై కొన్ని శక్తులు పుకార్లు లేపినప్పటికీ అవి ఫలించలేదు.

# ప్రజల ప్రేమే నా బలం..


- తరగని మధుర జ్ఞాపకం..ఈ రెండు దశాబ్దాల ప్రజా జీవితం'
- ఈ అద్భుత ప్రయాణం నా జీవితంలో ప్రత్యేక అధ్యాయం
- 'నాడు మిడ్జిల్‌లో రేవంత్‌రెడ్డిగా మొదలై.. నేడు మీ అందరి గుండెల్లో
- ఇదే స్ఫూర్తితో ప్రజలకు మరింత సేవ
- అన్నింటికీ మించి రేవంతన్నగా... మీ హృదయాలో
- 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానంపై సీఎం రేవంత్‌రెడ్డి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాప్రతినిధిగా 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఆసక్తికర పోస్ట్ పెట్టారు. రెండు దశాబ్దాల తన రాజకీయ, ప్రజా జీవిత ప్రయాణాన్ని స్మరించుకుంటూ ప్రజల ప్రేమ, ఆదరణ తనకు అపారమైన బలాన్నిచ్చాయని కొనియాడారు. 'లక్షల అక్షరాలతో రాసినా.. కోట్ల పదాలను కూర్చి చెప్పినా.. తరగని మధుర జ్ఞాపకం.. ఈ రెండు దశాబ్దాల ప్రజా జీవితం' అని వ్యాఖ్యానించారు.



2 లో..





## పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తేదీల ఖరారు.. జులై 20 నుంచి మొదలు..

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు షెడ్యూల్ ఖరారైంది. ఈ ఏడాది వర్షాకాల సమావేశాలు జులై 20 నుంచి ఆగస్టు 13 వరకు కొనసాగనున్నట్లు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు శనివారం వెల్లడించారు.

2



## ఉల్లి రైతులకు కేంద్రం గుడ్ న్యూస్.. కనీస మద్దతు ధర పెంపు

## ఐదో విడత రైతు భరోసా నిధులు విడుదల..

2

తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఐదో విడత నిధులను విడుదల చేసింది. ఈ విడతలో 6 ఎకరాల వరకు సాగుభూమి ఉన్న 1.69 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.545.41 కోట్లను జమ చేసింది. ఇప్పటి వరకు రైతు భరోసా పథకం కింద మొత్తం 67.45 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.7,135.78 కోట్లను ప్రభుత్వం జమ చేసింది.






2

## హైదరాబాద్‌లో భారీగా స్టెరాయిడ్స్ ఇంజెక్షన్లు స్వాధీనం.. ఆరుగురి అరెస్ట్

## నీతి ఆయోగ్ ప్రశంసలు తెలంగాణకు గౌరవం



2

తెలంగాణ పర్యాటక సంస్కరణలను నీతి ఆయోగ్ ప్రశంసించిందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. రాష్ట్రానికి జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చిందని తెలిపారు. ఈరోజు (శనివారం) హైదరాబాద్ వేదికగా మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడారు. దేశానికే ఆదర్శంగా తెలంగాణ విధానాలు ఉన్నా యని వివరించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్రానికి ప్రశంసలు వచ్చాయని చెప్పుకొచ్చారు.



2

## కవిత కొత్తపార్టీకి ఈసీ షాక్.. (టీఆర్ఎస్) పేరు మార్చాలని ఆదేశాలు

## మమతకు మరో షాక్.. రాజీనామా చేసిన పార్టీ ప్రెసిడెంట్ చంద్రిమా భట్టాచార్య

తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే పార్టీకి చెందిన కీలక నేతలు పెద్ద సంఖ్యలో రాజీనామాలు చేశారు.

2



## అప్పులపై మంత్రుల దుష్ప్రచారం

హైదరాబాద్:

బిఆర్ఎస్ ప్రభు త్వం చేసిన అప్పులపై కాంగ్రెస్ ప్రభుత్వం తప్పు డు ప్రచారం చేస్తోందని పేర్కొంటూ మాజీ మం త్రి, బిఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీష్‌రా వు మండిపడ్డారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర అ ప్పుల గురించి వివరిస్తూ మంత్రి జూ పల్లి కృష్ణారావుకు హరీష్‌రావు బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో చేసిన ప్రసంగాల వీడియోలు, ఆర్‌బిఐ గణాంకాలు సహా పలు ఆధారాలను మంత్రి జూపల్లి వాట్సాప్‌కు



పంపినట్లు వెల్లడించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పుల గురించి ముఖ్యమంత్రి, మంత్రివర్గ సభ్యు లు పదేపదే దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పులపై కాంగ్రెస్ చేస్తున్న ప్ర చారం పూర్తిగా అవాస్తవమని ఆధారాలతో సహా ఎన్నిసార్లు వివరించినా వారి తీరు మారక పోవ డం శోచనీయం అని లేఖలో పేర్కొన్నారు. తాను అసెంబ్లీలో తెలిపానని గుర్తు చేశారు.

# 'రూ.2000 దాటాల్సిన ఎల్పీజీ సిలిండర్ రూ. 950కే ఇచ్చాం' : ప్రధాని మోదీ

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

రాజస్థాన్‌లో జరిగిన ఒక భారీ బహిరంగ సభను ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు. అంతర్జాతీయంగా తీవ్ర ఇంధన సంక్షోభం ఉన్నప్పటికీ.. నిరంతరాయంగా ఇంధన సరఫరాను కొనసాగిస్తూ, దేశ ప్రయోజనాలను కాపాడామని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ దేశాల్లో ఎదురైన చమురు సంక్షోభాన్ని ప్రస్తావిస్తూ ప్రధాని మోదీ ఇలా అన్నారు: "ప్రపంచవ్యాప్తంగా ముడిచమురు ధరలు విపరీతంగా పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో డీజిల్ ధరలు 40 శాతం వరకు పెరిగాయి. అయినప్పటికీ భారత్‌పై ఆ ప్రభావం పడకుండా చూశాం. దేశంలో పెట్రోల్ కొరత రాకుండా అడ్డుకున్నాం. ఇంధన కొరతపై కొన్ని శక్తులు పుకార్లు లేపినప్పటికీ అవి ఫలించలేదు. దేశంలో డీజిల్, పెట్రోల్ సరఫరాలో ఎలాంటి ఆటంకాలు ఎదురుకాలేదు. సంక్షోభ సమయాల్లో మా దౌత్య నీతి అద్భుతంగా పనిచేసింది" అని ఆయన అన్నారు. ప్రపంచ ఇంధన మార్కెట్‌లో భారతదేశ పాత్రను హైలైట్ చేస్తూ, దేశీయ అవసరాలను కాపాడుకుంటూనే, రిఫైన్డ్ ఇంధనాన్ని ఎగుమతి చేయగలిగామని చెప్పారు. "మేము 40 కంటే ఎక్కువ దేశాల నుండి ఇంధనాన్ని సేకరించాం. మాకు దేశ ప్రయోజనాలే అత్యంత ముఖ్యమని ప్రపంచానికి చాటిచెప్పాం" అని ప్రధాని పునరుద్ఘాటించారు.

**రూ. 2000 దాటాల్సిన ఎల్పీజీ సిలిండర్ రూ. 950 కే ఇచ్చాం**

దేశీయంగా ఎల్పీజీ (వంటగ్యాస్) సరఫరా గురించి ప్రధాని మాట్లాడుతూ.. అంతర్జాతీయంగా సరఫరా వ్యవస్థలు దెబ్బతిన్నప్పటికీ భారత్‌లో వంటగ్యాస్ కొరత లేకుండా చూశామన్నారు. "అంతర్జాతీయ ధరల ప్రకారం చూస్తే దేశంలో వంటగ్యాస్ సిలిండర్ ధర రూ. 2,000 దాటాల్సింది. కానీ, మేము వినియోగదారులపై భారం పడకుండా కేవలం రూ. 950 లకే సిలిండర్ అందించాం. అలాగే ఉజ్వల యోజన పథకం ద్వారా దేశంలోని పేద ప్రజలందరికీ ఉచితంగా గ్యాస్ సిలిండర్లను అందించాం" అని కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గుర్తుచేశారు.

# ప్రజల ప్రేమే నా బలం..

తరగని మధుర జ్ఞాపకం.. ఈ రెండు దశాబ్దాల ప్రజా జీవితం'

ఈ అద్భుత ప్రయాణం నా జీవితంలో ప్రత్యేక అధ్యాయం

'నాడు మిడ్జిల్‌లో రేవంత్‌రెడ్డిగా మొదలై.. నేడు మీ అందరి గుండెల్లో

ఇదే స్ఫూర్తితో ప్రజలకు మరింత సేవ


అన్నింటికీ మించి రేవంతన్నగా... మీ హృదయాలలో

## 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానంపై సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్,అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాప్రతినిధిగా 20 ఏళు పూర్తి చేసుకున్న సందర్భంగా సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఆసక్తికర పోస్ట్ పెట్టారు. రెండు దశాబ్దాల తన రాజకీయ, ప్రజా జీవిత ప్రయాణాన్ని స్మరించుకుంటూ ప్రజల ప్రేమ, ఆదరణ తనకు అపారమైన బలాన్నిచ్చాయని కొనియాడారు. 'లక్షల అక్షరాలతో రాసినా.. కోట్ల పదాలను కూర్చి చెప్పినా.. తరగని మధుర జ్ఞాపకం.. ఈ రెండు దశాబ్దాల ప్రజా జీవితం' అని వ్యాఖ్యానించారు.







**ఈ అద్భుత ప్రయాణం నా జీవితంలో ప్రత్యేక అధ్యాయం**

'నాడు మిడ్జిల్‌లో రేవంత్‌రెడ్డిగా మొదలై.. నేడు మీ అందరి గుండెల్లో రేవంతన్నగా నిలిచే వరకు సాగిన ఈ అద్భుత ప్రయాణం నా జీవితంలో ప్రత్యేక అధ్యాయం. ఈ 20 ఏళ్లలో ప్రతి సందర్భంలో, ప్రతి సంఘటనలో, ప్రతి సంఘర్షణలో, ప్రజల కోసం నేను చేసిన ప్రతి పోరాటంలో నాతో నిలిచిన, నాతో నడిచిన ప్రతి ఆత్మీయుడికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, రాజకీయ కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు. ఇదే స్ఫూర్తితో ప్రజలకు మరింత సేవ చేయాలన్న ఆర్తితో, మీ అందరి ఆశీర్వాద బలంతో భవిష్యత్తులో తెలంగాణ పునర్నిర్మాణ శ్రామికుడిగా, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే సేవకుడిగా.. అన్నింటికీ మించి రేవంతన్నగా... మీ హృదయాల్లో నా స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంటానని మాట ఇస్తున్నాను' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తేదీల ఖరారు.. జులై 20 నుంచి మొదలు..

ఇంటర్నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు షెడ్యూల్ ఖరారైంది. ఈ ఏడాది వర్షాకాల సమావేశాలు జులై 20 నుంచి ఆగస్టు 13 వరకు కొనసాగనున్నట్లు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు శనివారం వెల్లడించారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ సిఫారసుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపిన అనంతరం ఉభయ సభల సమావేశాల షెడ్యూల్‌ను రిజిజు ప్రకటించారు. ఈ సమావేశాల్లో దేశ ప్రాధాన్య అంశాలపై విస్తృత చర్చలు, చట్టాలపై పరిశీలన, కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నట్టు కిరణ్ రిజిజు పేర్కొన్నారు. 'జాతీయ ప్రయోజన సంబంధిత అంశాలపై అర్థవంతమైన చర్చలు, సంప్రదింపులు జరగాలి' అని ఆయన ఎక్స్‌లో రాసుకొచ్చారు.

# నీతి ఆయోగ్ ప్రశంసలు తెలంగాణకు గౌరవం: మంత్రి జూపల్లి

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

తెలంగాణ పర్యాటక సంస్కరణలను నీతి ఆయోగ్ ప్రశంసించిందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. రాష్ట్రానికి జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చిందని తెలిపారు. ఈరోజు (శనివారం) హైదరాబాద్ వేదికగా మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడారు. దేశానికే ఆదర్శంగా తెలంగాణ విధానాలు ఉన్నాయని వివరించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్రానికి ప్రశంసలు వచ్చాయని చెప్పుకొచ్చారు. హోటల్ నిర్మాణ నిబంధనల సరళీకరణకు గుర్తింపు వచ్చిందని వెల్లడించారు. సింగిల్ విండో, ఎంపు పెట్టుబడులకు ఊతమిస్తున్నాయని మంత్రి జూపల్లి పేర్కొన్నారు. తెలంగాణ టూరిజం పాలసీ 2025--30కు విశేష స్పందన వచ్చిందని తెలిపారు. వేల కోట్ల పెట్టుబడులకు మార్గం సుగమమైందని వివరించారు. తెలంగాణను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా చేయడమే తమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. నీతి ఆయోగ్ ప్రశంసలు రాష్ట్రానికి గౌరవమని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

# కవిత కొత్తపార్టీకి ఈసీ షాక్.. (టీఆర్ఎస్) పేరు మార్చాలని ఆదేశాలు

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

కల్వకుంట్ల కవిత స్థాపించిన 'తెలంగాణ రక్షణ సేన' (టీఆర్ఎస్) పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం షాక్ ఇచ్చింది. కవిత కొత్త పార్టీ పేరును మార్చాలంటూ ఈసీ ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ రక్షణ సేన పేరుపై ప్రజల నుంచి అభ్యంతరాలు వెల్లువెత్తుతున్నాయని ఎలక్షన్ కమిషన్ పేర్కొంది. 15 రోజుల్లో మూడు ప్రత్యామ్నాయ పేర్లు సమర్పించాలని ఆదేశించింది. లేని పక్షంలో దరఖాస్తును మూసివేస్తామని హెచ్చరించింది. టీఆర్ఎస్ పేరును కొనసాగించేందుకు వీల్లేదంటూ కవితకు ఈసీ లేఖ రాసింది. పేరు వివాదంతో కవిత కొత్త పార్టీ రిజిస్ట్రేషన్‌కు తీవ్ర అడ్డంకులు ఏర్పడ్డాయి. దీంతో కొత్త పేర్లతో దరఖాస్తును సవరించాలని ఈసీ సూచించింది. ఈసీ లేఖపై కవిత స్పందించారు. తమకు అధికారికంగా ఈసీ నుంచి వచ్చిన రెండు అభ్యంతరాలకు సమాధానం ఇచ్చామని తెలిపారు. అయితే కొత్త పేర్లు ఇచ్చేది లేదని.. న్యాయపోరాటానికే సిద్ధమని కవిత స్పష్టం చేశారు.

# ఉల్లి రైతులకు కేంద్రం గుడ్ న్యూస్.. కనీస మద్దతు ధర పెంపు

ఇంటర్నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

ఉల్లి రైతులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఉల్లి కనీస మద్దతు ధరను 13 శాతం మేర పెంచింది. తాజా పెంపుతో క్వింటాలు ఉల్లి ధర రూ.1,875 నుంచి రూ.2,125కు పెరిగింది. ఉల్లి సేకరణను పెంచేందుకు, రైతులకు లాభం చేకూర్చేందుకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ పెంపు తక్షణం అమల్లోకి వస్తుందంటూ తాజాగా ప్రకటన విడుదల చేసింది. ఈ సీజన్‌లో కేంద్రం ఉల్లి ధరను పలుమార్లు పెంచింది. ఉల్లి బఫర్ స్టాక్ సేకరణ మందకొడిగా సాగుతున్న నేపథ్యంలో కేంద్రం ఉల్లి కనీస మద్దతు ధరను పలుమార్లు పెంచింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం, జూన్ 1 నాటికి కేవలం 2 వేల టన్నుల ఉల్లినే ప్రభుత్వం సేకరించగలిగింది. దీంతో, పలుమార్లు ధరలను పెంచింది. ఉల్లి ధర కేజీకి రూ.12.7 నుంచి రూ.15.80కు పెంచుతూ మే 22న ఆదేశాలు జారీ చేసింది. జూన్ 13న ధరను కేజీకి రూ.16.50కు పెంచింది. జూన్ 20న కిలో ఉల్లిపాయల ధరను రూ.18.75కు పెంచింది. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం, 2025-26లో ఉల్లిపాయల ఉత్పత్తి 307.33 లక్షల టన్నులకు చేరుకుంటుందది. 2024-25 మధ్య కాలంలో 307.67 లక్షల టన్నుల ఉల్లిపాయల సేకరణ జరిగింది.

# హైదరాబాద్‌లో భారీగా స్టెరాయిడ్స్ ఇంజెక్షన్లు స్వాధీనం.. ఆరుగురి అరెస్ట్

హైదరాబాద్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

క్షణాల్లో కండరాలు పెంచుకోవాలనే యువత ఆకాంక్షను ఆసరాగా చేసుకుని అక్రమంగా స్టెరాయిడ్స్ ఇంజెక్షన్లు విక్రయిస్తున్న ముఠాను హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్, ముషీరాబాద్ పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసులో మొత్తం ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి సుమారు రూ.6.50 లక్షల విలువైన 770కి పైగా స్టెరాయిడ్స్ వయల్స్, యాంపూల్స్, ఇంజెక్షన్లతో పాటు మొబైల్ ఫోన్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ తెలిపిన వివరాల ప్రకారం.. 'డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండానే జిమ్ ట్రైనర్లు స్టెరాయిడ్స్‌ను ఆన్‌లైన్ ద్వారా తెప్పించి యువతకు విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. ఆన్‌లైన్ జిమ్ ట్రైనర్ బట్టే శివ, మహమ్మద్ ఫుర్ఖానుద్దీన్ ఫైసల్‌తో పాటు మరో నలుగురు సబ్-సెల్లర్లను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులు ఉత్తరప్రదేశ్‌కు చెందిన 'మెడ్‌హౌస్ ఫార్మా', పంజాబ్‌కు చెందిన 'షిప్ రాకెట్' వంటి ఆన్‌లైన్ వేదికల ద్వారా స్టెరాయిడ్స్ కొనుగోలు చేసి, కొరియర్ సేవల ద్వారా హైదరాబాద్‌కు తెప్పించి విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో ఉత్తరప్రదేశ్‌కు చెందిన ముదిద్ చౌహాన్, పంజాబ్‌కు చెందిన రాజన్ ప్రీత్ సింగ్ పరారీలో ఉన్నారని' తెలిపారు. ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నిందితులపై రెండు వేర్వేరు కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. అలాగే కొంతమంది యువకులు కృత్రిమ మేధస్సు (ఏఐ) సాయంతో నకిలీ వైద్యుల ప్రిస్క్రిప్షన్లు రూపొందించి మెడికల్ షాపుల నుంచి కూడా స్టెరాయిడ్స్ కొనుగోలు చేస్తున్నట్లు విచారణలో బయటపడిందని తెలిపారు. జిమ్ యజమానులు, ట్రైనర్లు, సభ్యుల కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతామని, నగరంలోని జిమ్‌లలో ఇకపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీ వైభవ్ గైక్వాడ్ స్పష్టం చేశారు.




# మమతకు మరో షాక్.. రాజీనామా చేసిన పార్టీ ప్రెసిడెంట్ చంద్రిమా భట్టాచార్య

కోల్‌కతా,

తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే పార్టీకి చెందిన కీలక నేతలు పెద్ద సంఖ్యలో రాజీనామాలు చేశారు. మరి కొందరు రెబల్స్‌గా మారి పార్టీని సొంతం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి సమయంలో మమతకు ఊహించని షాక్ తగిలింది. సీనియర్ నేత చంద్రిమా భట్టాచార్య టీఎంసీ పార్టీ రాష్ట్ర ప్రెసిడెంట్ పదవికి శనివారం రాజీనామా చేశారు. అంతేకాదు.. పార్టీలో తనకు కేటాయించిన అన్ని పదవులకు కూడా ఆమె రాజీనామా చేశారు.

**నెల రోజుల్లోనే రాజీనామా..**

2026 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘోర పరాజయాన్ని చవిచూసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మమతా బెనర్జీ కీలక నిర్ణయం తీసుకున్నారు. పాత కమిటీలను రద్దు చేసి, కొత్త కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే చంద్రిమా భట్టాచార్యను జూన్ మొదటి వారంలో రాష్ట్ర అధ్యక్షురాలిగా నియమించారు. పదవిలోకి వచ్చిన కేవలం నెల రోజుల్లోనే ఆమె తన పదవికి రాజీనామా చేయడం గమనార్హం.


**ముదిరిన ఆధిపత్య పోరు**

తృణమూల్ కాంగ్రెస్ పార్టీ బహిష్కృత ఎమ్మెల్యే రితబ్రత బెనర్జీ నేతృత్వంలోని తిరుగుబాటు వర్గం కోల్‌కతాలోని పార్టీ ప్రధాన కార్యాలయాన్ని శుక్రవారం స్వాధీనం చేసుకుంది. తమదే అసలైన టీఎంసీ అని ప్రకటిస్తూ ఓ సమావేశం కూడా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో రితబ్రతతో పాటు ఫిర్హాద్ హకీమ్, జావేద్ ఖాన్, సందీపన్ సాహా, అఖ్రూజమాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదో విడత రైతు భరోసా నిధులు విడుదల..

హైదరాబాద్:

తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఐదో విడత నిధులను విడుదల చేసింది. ఈ విడతలో 6 ఎకరాల వరకు సాగుభూమి ఉన్న 1.69 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.545.41 కోట్లను జమ చేసింది. ఇప్పటి వరకు రైతు భరోసా పథకం కింద మొత్తం 67.45 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.7,135.78 కోట్లను ప్రభుత్వం జమ చేసింది. అర్హులైన ప్రతి రైతుకు దశలవారీగా రైతు భరోసా సాయాన్ని అందిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. రైతులకు సాగు



పెట్టుబడి భారాన్ని తగ్గించి, వ్యవసాయ కార్యకలాపాలకు ఆర్థికంగా అండగా నిలవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తోంది. మిగిలిన అర్హులైన రైతులకు కూడా త్వరలోనే తదుపరి విడత నిధులను విడుదల చేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# ఇన్‌స్టాగ్రామ్‌పై కేంద్రం సీరియస్

న్యూఢిల్లీ:

వాట్సాప్ యూజర్ నేమ్ వివాదంతో సతమతమవుతున్న మెటా సంస్థకు కేంద్రం మరోసారి షాక్ ఇచ్చింది. బాలల లైంగిక వేధింపుల విషయాలను, అశ్లీల కంటెంట్‌ను ప్రోత్సహించే విధంగా ఇన్‌స్టాగ్రామ్ వేదికపై వస్తున్న కొన్ని ప్రకటనలపై కేంద్ర ఐటి, సమాచార సాంకేతిక శాఖమంత్రి అశ్విని వైష్ణవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అశ్లీల కంటెంట్‌పై తగిన వివరణ ఇచ్చేందుకు గాను మెటా సంస్థకు వెంటనే సమన్లు జారీ చేయాలని ఆయన తన మంత్రిత్వ శాఖలోని ఉన్నతాధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఒక్క వారంలోనే మెటా సంస్థపై చర్యలు తీసుకోవడం ఇది రెండోసారి కావడం గమనార్హం. ఇంతకుముందు గత బుధవారం రోజున వాట్సాప్ సంస్థ తీసుకురావాలని యోచిస్తున్న సరికొత్త యూజర్‌నేమ్ ఫీచర్‌పై కూడా కేంద్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేస్తూ నోటీసులు పంపింది. ఈ కొత్త సాంకేతిక మార్పు వల్ల దేశంలో ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లు, ప్రముఖుల పేర్లతో మోసాలు భారీగా పెరుగుతాయని ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది.

అరుణ్ సమాచారమ్

# అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం

### జూలై4న 13 రాష్ట్రాల సమాహారంగా అమెరికా ఏర్పాటు

**వాషింగ్టన్,**

అగ్రరాజ్యం అమెరికా జూలై4న స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటోంది. అమెరికాకు 1776లో స్వాతంత్ర్యం లభించింది. మరి అంతకుముందు అది ఒకే దేశంగా ఉండేది కాదు! బ్రిటిష్ పాలనలోని 13 వలస రాజ్యాల సమాహారంగా ఉన్న ప్రాంతం తదుపరి ప్రత్యేక దేశంగా, అమెరికాగా అవతరించింది. 'ప్రాతినిధ్యం లేనిదే పన్ను లేదు' అనే నినాదంతో ఈ రాజ్యాలన్నీ బ్రిటిష్ పాలనకు ఎదురు తిరిగాయి. చివరకు 1776 జులై 4న పదమూడు వలస రాజ్యాలు స్వాతంత్ర్యం ప్రకటించుకొని.. అన్నీ కలిసి అమెరికాగా అవతరించాయి. అమెరికాలో ప్రస్తుతమున్న రాష్ట్రాల సంఖ్య 50. కానీ స్వాతంత్ర్యం వచ్చేనాటికి అట్లాంటిక్ తీరంలోని 13 రాష్ట్రాలు మాత్రమే అందులో భాగంగా ఉండేవి. అనేక కొనుగోళ్లు, యుద్ధాలు, ఒప్పందాలతో మిగతా రాష్ట్రాలను వాషింగ్టన్ దక్కించుకుంది. 1803లో ఫ్రాన్స్ నుంచి లూసియానాను కొనుగోలు చేసింది. దాంతో దేశ భూభాగం దాదాపు రెట్టింపైంది. 1819లో స్పెయిన్ నుంచి ఫ్లోరిడా దక్కింది. టెక్సాస్ తొలుత స్వతంత్ర దేశంగా ఏర్పడి.. 1845లో అమెరికాలో విలీనమైంది. మెక్సికోతో యుద్ధం తర్వాత అమెరికాలో కాలిఫోర్నియా, ఆరిజోనా, నెవాడా, ఉటా చేరాయి. 1867లో రష్యా నుంచి అలాస్కాను కొనుగోలు చేశారు. 1959లో హవాయి 50వ రాష్ట్రంగా మారింది. భౌగోళిక విస్తరణెళి అమెరికా ఆర్థిక, సైనిక శక్తికి పునాది అయింది. దేశానికి విస్తారమైన వ్యవసాయ భూములు, ఖనిజ సంపదతో పాటు రెండు మహాసముద్రాలపై ఆధిపత్యాన్ని కట్టబెట్టింది. అమెరికా 1861–65 మధ్య అంతర్యుద్ధంతో అతలాకుతలమైంది. బానిసత్వమే అందుకు ప్రధాన కారణం. దక్షిణ రాష్ట్రాల వ్యవసాయం ఆఫ్రికన్ బానిసల శ్రమపై ఆధారపడగా.. ఉత్తర రాష్ట్రాలు పారిశ్రామికీకరణ వైపు వెళ్లి బానిసత్వాన్ని వ్యతిరేకించాయి. ఈ విభేదాలు దేశాన్ని రెండు శిబిరాలుగా చీల్చాయి. అబ్రహాం లింకన్ అధ్యక్షుడిగా ఎన్నికవడంతో 11 దక్షిణ రాష్ట్రాల విడిపోయి ప్రత్యేక సమాఖ్యను ఏర్పాటుచేశాయి. అంతర్యుద్ధంలో ఆరు లక్షల మందికిపైగా మరణించారు. 1863లో లింకన్ బానిసల విముక్తి ప్రకటన జారీ చేయడంతో అంతర్యుద్ధం.. స్వేచ్ఛ కోసం పోరాటంగా మారింది. ఉత్తర రాష్ట్రాల విజయంతో బానిసత్వం రద్దయింది. అయితే జాతి వివక్ష వెంటనే అంతరించిపోలేదు. సమాన హక్కుల కోసం నల్లజాతీయులు మరో శతాబ్దం పాటు పోరాడాల్సి వచ్చింది. అయినప్పటికీ అంతర్యుద్ధమే అమెరికాను శాశ్వతంగా ఏకీకృత దేశంగా నిలబెట్టిందని చెప్పొచ్చు. అందుకే చరిత్రకారులు దీనిని అమెరికా రెండో జననంగా పిలుస్తారు. ఇలా దేశం విస్తరించడానికి అప్పటి నాయకుల కృషి ఎనలేనిది. ఇప్పుడు ట్రంప్ కూడా రాజ్య విస్తరణ కాంక్షను వదులుకోవడం లేదు.

# కుకీ దొంగలించాడంటూ.. ఉద్యోగి తొలగింపు

### అమెరికాలో ఫోర్డ్ కంపెనీ ఘరానా నిర్ణయం

### తప్పని తేలడంతో ఉద్యోగంలో తిరిగి ఆహ్వానం

### నమ్మకం లేనిచోట పనిచేయలేనన్న ఉద్యోగి

**వాషింగ్టన్,**

చాక్లెట్ కుకీ దొంగలించాడనే ఆరోపణలపై ప్రముఖ వాహన తయారీ సంస్థ ఫోర్డ్ రూ.1.9 కోట్ల జీతం తీసుకునే ఓ ఉద్యోగిని తొలగించింది. ఈ ఘటన అమెరికాలో వెలుగులోకి వచ్చింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. కెంటకీలోని లూయిస్‌విల్లేలో ఉన్న ఫోర్డ్ ట్రక్ ఫ్యాక్టరీలో.. 60ఏళ్ల కర్ట్ క్రోమ్ 11 ఏళ్లుగా పని చేస్తున్నాడు. ఎంతో విధేయతగా సగటున వారానికి 60 గంటలు పనిచేసేవాడినని.. అయినప్పటికీ తప్పుడు ఆరోపణలతో తనను ఉద్యోగం నుంచి తొలగించారని ఆవేదన వ్యక్తం చేశాడు. తాను కంపెనీలో రూ. 1.9 కోట్లు సంపాదిస్తున్నానని.. గతేడాది ఆఫీస్ క్యాంటీన్‌లో సుమారు రూ. 1.14 లక్షలు ఖర్చు చేశానని తెలిపాడు. ఇటీవల కంపెనీలో ఉన్న సమయంలో షుగర్ లెవల్స్ పడిపోతున్నట్లు అనిపించడంతో ఓ చాక్లెట్ కుకీ కుకీని కొనుగోలు చేశానని పేర్కొన్నాడు. కొద్ది రోజుల అనంతరం సూపర్‌వైజర్ తనను పిలిచి ఉద్యోగం నుంచి తొలగిస్తున్నట్లు చెప్పాడని.. కారణమేంటని అడగ్గా కుకీని దొంగలించినందుకు జాబ్ నుంచి తీసేస్తున్నట్లు పేర్కొన్నాడని వెల్లడించాడు. తాను కుకీని దొంగలించలేదని.. దానిని కొనుగోలు చేసినట్లు తన వద్ద బిల్లు ఉందని చెప్పినప్పటికీబలవంతంగా ఫ్యాక్టరీ ప్రాంగణం నుంచి బయటకు పంపేశారని ఆరోపించాడు. ఆ బిల్లు స్క్రీన్‌షాట్ పంపించిన అనంతరం తాను నిర్దోషిగా తేలడంతో ఉద్యోగానికి తిరిగి రావాలని యూనియన్ ప్రతినిధి పిలిచారని బాధితుడు వెల్లడించాడు. కానీ తనను అవమానించిన చోట పని చేయకూడదని నిర్ణయించుకున్నట్లు అతడు వెల్లడించాడు. ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో ఉద్యోగి పట్ల ఫోర్డ్ అధికారుల తీరును నెటిజన్లు విమర్శిస్తున్నారు.

# జాతీయ సెలవు దినం కావడంతో ప్రజలంతా ఇంటివద్దే

### ప్రాణనష్టం భారీగా ఉండొచ్చంటున్న

### యూఎస్ జియలాజికల్ సర్వే

### ప్రజలు ఇళ్లను వదిలి బయటకు రావాలని పిలుపు

**కారకాస్,**

వెనెజువెలా దేశాన్ని వరుసగా రెండు భూకంపాలు వణికించాయి. ఈ ప్రకృతి విపత్తు తీవ్రత ధాటికి దేశ రాజధానిలో తీవ్ర నష్టం వాటిల్లింది. పలు బహుళ అంతస్తు భవనాలు కూలిపోయాయి. శిథిలాల కింద ప్రజలు చిక్కుకుపోయి ఉండొచ్చని, దాంతో భారీ సంఖ్యలో ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ భూకంపాల తర్వాత బలమైన ప్రకంపనలు రావొచ్చు. దాంతో ఈ విపత్తు విధ్వంసకరంగా ఉండొచ్చు. భారీగా ప్రాణ, ఆస్తినష్టం సంభవించే అవకాశం ఉంది. మృతుల సంఖ్య 10వేల నుంచి లక్ష వరకు ఉండవచ్చని యూఎస్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. ప్రస్తుతానికి వెనెజువెలా ప్రభుత్వం మృతుల సంఖ్యపై ఎలాంటి ప్రకటనా చేయలేదు. భూకంపాల ధాటికి గాయపడిన వారి సంఖ్య పెరుగుతూనే ఉందని స్థానిక అధికారులు, ప్రత్యక్ష సాక్షులు చెప్తున్నారు. ఇళ్లను వదిలి బయటకు వచ్చేయాలంటూ భూకంపాల ప్రభావిత ప్రాంతాల ప్రజలకు వెనెజువెలా ప్రభుత్వం సూచించింది. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా ఇళ్లకున్న పెట్రోల్ సరఫరాను కట్ చేసినట్లు వెల్లడించింది. కొన్ని భవనాలు కూలిపోయాయని, మరింత నష్టం వాటిల్లకుండా ఈ చర్యలని పేర్కొంది. జూన్ 24.. వెనెజువెలాలో నేషనల్ హాలిడే. దాంతో మిగతా రోజులతో పోలిస్తే.. ఎక్కువమంది ఇళ్లలోనే ఉన్నారు. బుధవారం సాయంత్రం ఆరుగంటల సమయంలో తొలి భూకంపం వచ్చింది. దాంతో భూమి కంపించినప్పుడు భారీగా ప్రజలు బయటకు పరిగెత్తిన దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. ప్రాణనష్ట తీవ్రత పెరగడానికి ఈ హాలిడే కూడా ఒక బలమైన కారణం కావొచ్చని అధికారులు చెప్తున్నారు. ఈ విపత్తులో భారీగా మరణాల సంఖ్య ఉండొచ్చని వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ కూడా తన సందేశంలో పేర్కొన్నారు. రెండు భారీ భూకంపాల తర్వాత 20 వరకు ప్రకంపనలు వచ్చాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో వెనెజువెలాలో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. భూకంపం ధాటికి మెక్వెషియా అంతర్జాతీయ విమానాశ్రయం దెబ్బతిన్న దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. దాంతో దానిని మూసివేశారు. పలు విమానాల రాకపోకలను నిలిపివేశారు. రాజధానితో పాటు భూకంప ప్రభావిత ప్రాంతాల్లో పాఠశాలలు మూసివేశారు.




# ప్రమాదంలో తక్షశిల పురావస్తు సంపద

### ఆందోళన వ్యక్తం చేసిన యునెస్కో

### అక్కడ చేపట్టిన పనులను ఆపాలని

### పాక్‌కు ఆదేశం

**ఇస్లామాబాద్,**

అవిభక్త భారతదేశంలో తక్షశిల ఓ విశ్వవిద్యాలయం. ఆర్య చాణక్యుడు అక్కడ ఏర్పటు చేసిన విశ్విద్యాలయం అప్పట్లోనే ప్రపంచ ప్రసిద్ధి గాంచింది. అయితే భారత్‌పై విదేశీ దండయాత్రల్లో దీనిని కూడా ధ్వంసం చేశారు. చివరు దేశ విభజనలో అది పాక్ భూభాగంలోకి వెళ్లింది. ఇప్పుడు అక్కడి పురావస్తు సంపద ప్రమాదంలో పడిందని యునెస్కో తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పాకిస్థాన్‌లోని ప్రాచీన పురావస్తు క్షేత్రం తక్షశిలలో ప్రభుత్వం చేపట్టిన సంరక్షణ పనులపై యునెస్కో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రపంచ వారసత్వ జాబితాలో ఉన్న ఈ చారిత్రక కట్టడాల్లో చేపట్టిన పనులు అసలు నిర్మాణాల ప్రామాణికత, చారిత్రక విలువను దెబ్బతీసేలా ఉన్నాయని హెచ్చరించింది. ఈ మేరకు పనులను వెంటనే నిలిపివేయకపోతే తక్షశిలను 'వరల్డ్ హెరిటేజ్ ఇన్ డేంజర్' జాబితాలో చేర్చడంతో పాటు, అవసరమైతే ప్రపంచ వారసత్వ హోదానూ రద్దు చేస్తామని పాకిస్థాన్ అధికారులను హెచ్చరించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెలువడ్డాయి. పంజాబ్ ప్రావిన్స్‌లోని రావల్పిండి జిల్లాలో ఉన్న తక్షశిల.. దక్షిణాసియాలోనే అత్యంత ప్రాచీన బౌద్ధ విద్యా కేంద్రాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. మెసోలిథిక్ కాలానికి చెందిన గుహ, నాలుగు ప్రాచీన పట్టణాల అవశేషాలు, బౌద్ధ విహారాలు, మసీదు, మదరసా వంటి నిర్మాణాలతో ఈ ప్రాంతం విశేష చారిత్రక ప్రాధాన్యం కలిగి ఉంది. భారత




ఉపఖండంలోని పట్టణ నాగరికత అభివృద్ధికి తక్షశిల ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తోందని యునెస్కో పేర్కొంటోంది. ఈ ఏడాది మార్చిలో ఓ సందర్శకుడు తక్షశిలలో జరుగుతున్న పనులకు సంబంధించిన ఫొటోలు, వివరాలను ప్యారిస్‌లోని పాకిస్థాన్ శాశ్వత ప్రతినిధి కార్యాలయానికి పంపించాడు. అసలు రాతి గోడలను తొలగించి కొత్త నిర్మాణాలు చేపట్టడం, పాత గోడల ఎత్తు పెంచడం వంటి చర్యలు చారిత్రక కట్టడాల ప్రామాణికతకు విఘాతం కలిగిస్తున్నాయని ఆయన ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులతో జూన్ 12న యునెస్కో ప్రతినిధులు, పాకిస్థాన్ పురావస్తు శాఖ, జాతీయ వారసత్వ మంత్రిత్వ శాఖ అధికారులు కలిసి తక్షశిల మ్యూజియాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మొహ్రా మొరాడు, సిర్కాప్ ప్రాంతాల్లో చేపట్టిన పనులకు సంబంధించిన పూర్తి సాంకేతిక పత్రాలను పంజాబ్ పురావస్తు శాఖ సమర్పించలేకపోయినట్లు సమాచారం. అంతేకాకుండా ప్రపంచ వారసత్వ కట్టడాల గోడలను సిమెంట్‌తో నిర్మించడం, పురాతన గోడల స్థానంలో కొత్త రాతి నిర్మాణాలు చేపట్టడం, గోడల ఎత్తును పెంచడం వంటి చర్యలు యునెస్కో నిబంధనలకు విరుద్ధమని అధికారులు పేర్కొన్నారు. పాత రాళ్లకు, కొత్త నిర్మాణ సామగ్రికి మధ్య స్పష్టమైన తేడా కనిపిస్తోందని తెలిపారు. ప్రపంచ వారసత్వ కట్టడాల్లో ఇటువంటి మార్పులు చేయడం తీవ్ర ఉల్లంఘనగా పరిగణిస్తామని యునెస్కో స్పష్టం చేసింది. దీంతో తక్షశిల ప్రపంచ వారసత్వ హోదా ప్రమాదంలో పడే అవకాశం ఉందని, ఇదే పరిస్థితి కొనసాగితే 'డేంజర్ లిస్ట్'లో చేర్చడంతో పాటు అవసరమైతే జాబితా నుంచి పూర్తిగా తొలగించే అవకాశమూ ఉందని హెచ్చరించింది. ప్రస్తుతం మరో 24 చారిత్రక ప్రాంతాలకు ప్రపంచ వారసత్వ హోదా పొందేందుకు పాకిస్థాన్ చేస్తున్న ప్రయత్నాలపైనా ఈ వివాదం ప్రతికూల ప్రభావం చూపే అవకాశముందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. అయితే, ఈ ఆరోపణలను పంజాబ్ పురావస్తు శాఖ డైరెక్టర్ జనరల్ మాలిక్ జహీర్ అబ్బాస్ ఖండించారు. ప్రస్తుతం జరుగుతున్నవి 'పునర్నిర్మాణ పనులు కావు.. సంరక్షణ చర్యలు మాత్రమే' అని ఆయన స్పష్టం చేశారు. శిథిలావస్థకు చేరుతున్న నిర్మాణాలను మరింత దెబ్బతినకుండా కాపాడటం, వాటి అసలు స్వరూపాన్ని సంరక్షించడమే లక్ష్యమని చెప్పారు. ఈ మేరకు చేపట్టిన పనులను వెనక్కి తీసుకోవాల్సిన అవసరం లేదని పురావస్తు శాఖ డైరెక్టర్ జనరల్ మాలిక్ జహీర్ అబ్బాస్ పేర్కొన్నారు.

# పశ్చిమాసియా సంక్షోభంలో రహస్యాలు

### ఇరాన్ నేతలను మట్టుపెట్టాలనుకున్న ఇజ్రాయిల్

### అమెరికా రంగంలోకి దిగడంతో తప్పిన ముప్పు

### న్యూయార్క్ టైమ్ కథనం వెల్లడి

**వాషింగ్టన్,**

పశ్చిమాసియా సంక్షోభంలో సరికొత్త అంతర్జాతీయ రహస్యాలు వెలుగులోకి వచ్చాయి. ఇవి.. అమెరికా, ఇజ్రాయెల్ మైత్రి బీటలు వారిందని చెప్పేందుకు మరింత ఊతమిచ్చేలా ఉన్నాయి. ఇరాన్ అగ్రనేతలు, శాంతి చర్చల ప్రతినిధులైన విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ, పార్లమెంట్ స్పీకర్ మహ్మద్ బాఘెర్ గాలిబాఫ్ లపై ఇజ్రాయెల్ వేసిన 'హత్య ప్రణాళిక' ను అమెరికా ముందే పసిగట్టి, ఇరాన్‌ను అప్రమత్తం చేయడం ద్వారా వారి ప్రాణాలను కాపాడినట్లు ఓ నివేదిక వెల్లడించింది. ప్రముఖ అంతర్జాతీయ పత్రిక 'ది న్యూయార్క్ టైమ్స్'ఈ రక్షణ రహస్యాలను బహిర్గతం చేసింది. ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతోల్లా అలీ ఖమేనీని ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో హతమార్చిన తర్వాత, ఇరాన్ ఉన్నత స్థాయి నాయకత్వాన్ని పూర్తిగా తుడిచిపెట్టాలని ఇజ్రాయెల్ వ్యూహం రచించింది. అయితే, ఏప్రిల్ 8న జరిగిన మొదటి తాత్కాలిక కాల్పుల విరమణ తర్వాత అమెరికాతో అణు, శాంతి చర్చలు జరపడానికి ఇరాన్ తరపున అరాగ్చీ, గాలిబాఫ్ బాధ్యతలు చేపట్టారు. ఇది ఇజ్రాయెల్‌కు ససేమిరా ఇష్టం లేదు. న్యూయార్క్ టైమ్స్ నివేదిక ప్రకారం.. ఏప్రిల్ 12న ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ గాలిబాఫ్ పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్‌తో చర్చలు ముగించుకుని తిరిగి ఇరాన్‌కు విమానంలో ప్రయాణమయ్యారు. గాలిబాఫ్ ప్రయాణిస్తున్న విమానాన్ని కూల్చివేయడానికి ఇజ్రాయెల్‌కు చెందిన రెండు ఫైటర్ జెట్స్ ఇరాక్ మీదుగా ఇరాన్ వైమానిక పరిధిలోకి ప్రవేశించాయి. ఈ నిఘా సమాచారాన్ని అమెరికా ఇంటెలిజెన్స్ ముందే గుర్తించి, ప్రాంతీయ దేశాల (పాకిస్థాన్, ఖతార్) మధ్యవర్తుల ద్వారా ఇరాన్ ప్రభుత్వానికి అత్యవసర హెచ్చరికలు పంపింది. సమాచారం అందిన వెంటనే ఇరాన్ రక్షణ దళాలు గాలిబాఫ్ విమానాన్ని టెహ్రాన్‌కు వెళ్లకుండా దారి మళ్లించి, ఈశాన్య ప్రాంతంలోని 'మషద్' నగరంలో అత్యవసరంగా ల్యాండింగ్ చేయించాయి. ఆ తర్వాత గాలిబాఫ్ రోడ్డు మార్గంలో సురక్షితంగా టెహ్రాన్ చేరుకున్నారు. ఇరాన్‌తో శాంతి చర్చలు జరుపుతున్న సమయంలో ఆ దేశ ప్రధాన దౌత్యవేత్తలను ఇజ్రాయెల్ హతమరిస్తే, చర్చలు పూర్తిగా దారి తప్పి, అమెరికా కూడా నేరుగా ఇరాన్‌తో పెద్ద ఎత్తున యుద్ధంలోకి దిగాల్సి వస్తుందని వాషింగ్టన్ భయపడింది. 'వారినీ చంపేస్తే ఇక మనం శాంతి చర్చలు జరపటానికి ఇరాన్‌లో ఒక్క నేత కూడా మిగలడు' అని పాకిస్థాన్ దౌత్యవేత్తలు కూడా అమెరికాకు స్పష్టం చేశారు. దీంతో అమెరికా స్వయంగా రంగంలోకి దిగి ఇజ్రాయెల్‌ను వెనక్కి తగ్గాలని ఆదేశించిందని కూడా సదరు నివేదిక వెల్లడించింది. ఇదిలా ఉంటే, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ గాలిబాఫ్ ప్రాణాపాయం నుంచి తప్పించుకోవడం ఇదే మొదటిసారి కాదు. జూన్



2025లో జరిగిన 12 రోజుల యుద్ధంలో, అలాగే ఈ ఏడాది జరిగిన ఘర్షణల్లో ఇరాన్ భూగర్భ బంకర్లపై ఇజ్రాయెల్ జరిపిన దాడుల శిథిలాల నుంచి గాలిబాఫ్ రెండుసార్లు ప్రాణాలతో బయటపడ్డారు. ఇక, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహు మధ్య ఇటీవల కాలంలో తీవ్రమైన విభేదాలు రావడానికి ఈ ఘటనే పునాది అని నిపుణులు విశ్లేషిస్తున్నారు. అంతేకాదు, ఇజ్రాయెల్‌కు ఇష్టం లేకపోయినప్పటికీ, అమెరికా.. ఇరాన్‌తో విడిగా చర్చలు జరిపి 14 అంశాల అవగాహనా ఒప్పందం కుదుర్చుకోవడం అంతర్జాతీయ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# శ్రీచరణ్ అన్ని లిమిట్స్ దాటాడు

### రాధాగాయత్రి చివరి ఫోన్ కాల్ ఆడియో

**విశాఖపట్నం**

విశాఖకు చెందిన టెకీ రాధాగాయత్రి మృతి కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. భర్తతో కలిసి ఉత్తరాఖండ్ వెళ్లిన రాధాగాయత్రి అక్కడి హోమ్‌స్టేలో మృతిచెందిన విషయం తెలిసిందే. మొదట అనుమానాస్పద కేసుగా నమోదు అయినప్పటికీ.. గాయత్రి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు భర్త శ్రీచరణ్‌పై ముస్సోరి పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. తాజాగా రాధాగాయత్రికి చెందిన చివరి ఆడియో వెలుగులోకి వచ్చింది. భర్త ప్రవర్తనపై గాయత్రి తన తల్లితో చెప్పుకుని ఆవేదన వ్యక్తం చేసింది. 'నా మనసు పూర్తిగా విరిగిపోయింది. నా మీద అనుమానం, నా గురించి చెడుగా ప్రచారం చేస్తున్నాడు. నేనేదైనా తప్పు చేస్తే నేరుగా అడగమని మా అత్తయ్యతో అన్నాను. నేను ఇక నా భర్తతో మాట్లాడదలుచుకోవడం లేదు. ఏదైనా ఉంటే మా అమ్మవాళ్లతో మాట్లాడమని చెప్పా. ఇన్నాళ్లూ ఓపిక పట్టాను. నా భర్త అన్ని లిమిట్స్ క్రాస్ అయిపోయాడు' అని ఫోన్‌లో రాధాగాయత్రి చెబుతున్నట్లు ఆడియోలో ఉంది. తల్లితో గాయత్రి ఫోన్ సంభాషణ ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

# బయ్యారంలో అడవి జంతువుల మాంసం విక్రయం

### తనిఖీల్లో పట్టుకున్న అటవీశాఖ అధికారులు

**మహబూబాబాద్,**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని కాకతీయనగర్‌లో అడవి జంతువుల మాంసం విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో అటవీశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. అయితే అధికారుల రాకను గమనించిన కొందరు స్మగ్లర్లు అక్కడి నుంచి పరారయ్యారు. అధికారుల తనిఖీ సమయంలో మాంసం విక్రయిస్తున్న ఒక వ్యక్తిని అటవీశాఖ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌తో వేటగాళ్లు వాగ్వాదానికి దిగారు. పరిస్థితిని అదుపులోకి తీసుకున్న అధికారులు విచారణ చేపట్టారు. అధికారుల తనిఖీల్లో సుమారు 30 కిలోల అడవి జంతువుల మాంసంతో పాటు ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఘటనపై సంబంధిత అటవీ చట్టాల కింద అధికారులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అడవి జంతువుల వేట, మాంసం విక్రయం, రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వన్యప్రాణుల సంరక్షణకు భంగం కలిగించే చర్యలను అరికట్టేందుకు ప్రజలు కూడా సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే సమాచారం అందించాలని అటవీశాఖ అధికారులు సూచించారు.

# నెత్తురోడిన ఎపి రోడ్లు

### వేర్వేరు ప్రమాదాల్లో ఐదగురు మృతి

### ప్రకాశంలో ముగ్గురు, తిరుపతిలో ఇద్దరు మృత్యువాత

**తిరుపతి,**

ఎపిలో రోడ్లు నెత్తురోడాయి. వేర్వేను రోడ్డు ప్రమాదాల్లో ఐదుగురు దుర్మరణం చెందారు. ప్రకాశం జిల్లాలో ముగ్గురు, తిరుపతి జిల్లాలో ఇద్దరు మృతి చెందారు. ప్రకాశం జిల్లా సంతమాగులూరు మండలం కామేపల్లి సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఆటోను లారీ ఢీకొన్న ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. శావల్యాపురం మండలం వేల్పూరు గ్రామానికి చెందిన 10 మంది నాదెండ్ల మండలం సంకురాత్రిపాడులో జరిగే దశదిన కర్మకు హాజరయ్యేందుకు ఆటోలో బయల్దేరారు. కామేపల్లి రైల్వే అండర్‌పాస్ సమీపానికి వచ్చేసరికి.. గ్రానైట్‌తో వస్తున్న లారీ మలుపు తిరుగుతూ.. ఆటోను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఏడుకొండలు (60), రమణమ్మ (50) అక్కడిక్కడే మృతి చెందారు. గాయపడిన మరో ఏడుగురిని సమీపంలోని వివిధ ఆస్పత్రులకు తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సుబ్బాయమ్మ (70) ప్రాణాలు కోల్పోయారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇకపోతే తిరుపతి జిల్లా పుల్లంపేట మండలం ఉడుంవారిపల్లి వద్ద సోమవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ ఆర్టీసీ బస్సును లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా.. 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి.

PRGI NO: TGTEL/25/A5314
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్

# సంపాదకీయం...

# విలేఖరి కలం ప్రజల విశ్వాసానికి ప్రతీక కావాలి!

## అమెరికా జోక్యంతోనే భారత్-పాక్ బ్యాక్ డోర్ దౌత్యం?

అనధికార సమావేశాలు జరగడం కొత్తేమీ కాదు. కానీ ఒక్కసారిగా పాక్ భారత్‌ల మధ్య ఒక సంవత్సర కాలంలో 6 సార్లు ఈ సమావేశాలు జరగడం, భారత తరఫున మాజీ ఆర్మీ చీఫ్ మనోజ్ ముకుంద నరవానే, మాజీ దౌత్యవేత్త రుచి ఘనశ్యామ్, బిజెపి నాయకులు రామ్‌మాధవ్ పేర్లు ప్రస్తావించబడ్డాయి. పాకిస్తాన్ తరఫున రహమాన్, సజ్జయిడ్ హైదర్ ఖాన్, పూర్వ ఐఎస్ఐ నేతలు తదితరుల పేర్లు మీడియాలో వచ్చాయి. ట్రాక్ 1.5, ట్రాక్ -2 దౌత్యం అధికారిక ప్రభుత్వ చర్చలుకావు. మాజీ దౌత్యవేత్తలు, రిటైర్డ్ సైనికాధికారులు, వ్యూహాత్మక వ్యవహారాల నిపుణులు, థింక్ ట్యాంక్‌ల ప్రతినిధులు పాల్గొని పరస్పర అభిప్రాయాలు పంచుకునే వేదికగా వీటిని భావిస్తారు. ప్రపంచంలోని అనేక సంక్షోభ ప్రాంతాల్లో ఇలాంటి చర్చలు గతంలో కూడా జరిగాయి. గత ఏడాది జులైలో లండన్‌లో జరిగిన ఐఐఎస్ఎస్ ట్రాక్ -1.5 సమావేశంతో ఈ శ్రేణి చర్చలు సరిహద్దు ఉద్రిక్తతలు, దౌత్య వివాదాలతో సాగుతున్నాయి. ముఖ్యంగా పుల్వామా దాడి అనంతరం ఇరుదేశాల మధ్య అధికారిక దౌత్యచర్చలు దాదాపు నిలిచిపోయాయి. ఉగ్రవాదం, చర్చలు రెండూ కలిసి సాగవు అనే విధానాన్ని భారత్ పదేపదే ప్రకటించింది. అయితే ఇటీవలి ఏడాది కాలంలో మరో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. లండన్‌కు చెందిన అంతర్జాతీయ వ్యూహాత్మక పరిశోధనా సంస్థ ఐఐఎస్ఎస్ నిర్వహించిన సమావేశాలు లేదా దాని సదస్సుల సందర్భంగా భారత్ -పాకిస్తాన్ ప్రతినిధుల మధ్య ట్రాక్-1.5, ట్రాక్ -2 స్థాయి అనధికారిక చర్చలు జరిగినట్లు పలు మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ పరిణామం దౌత్య, రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. ఇండియా ఫౌండేషన్ అధ్యక్షులు రామ్‌మాధవ్, ఆర్ఎస్ఎస్ నాయకులు దత్తాత్రేయ హోస బోలె అమెరికా, యూరోప్ పర్యటనల తరువాత మరింతగా బలం పుంజుకొన్నాయి. దత్తాత్రేయ హోస బోలె ఇటీవల పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో, భారత్ పాక్‌ల మధ్య సామాజిక, సాంస్కృతిక రంగాలలో ప్రజల మధ్య చర్చలు కొనసాగాలని తెలిపారు. దీన్ని ఆర్ఎస్ఎస్ సర్ సంఘ్ సంచాలక మోహన్ భగవత్ కూడా సమర్థిస్తూ ప్రకటన చేశారు. పాక్‌పట్ల మొదటి నుండి వ్యతిరేకంగా ఉండే ఆర్ఎస్ఎస్, బిజెపి నాయకులు, ఒక్కసారిగా తమ పద్ధతి మార్చుకొని, పాక్‌పట్ల మెతక వైఖరితో వ్యవహరించడంలో అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడి ఉందనే ప్రచారం జరుగుతుంది. ఆపరేషన్ సిందూర్ తరువాత అమెరికా వైఖరి పూర్తిగా పాక్‌కు అనుకూలంగా ఉండడం, యుద్ధాన్ని మేమే ఆపామని ట్రంప్ ప్రకటించడం, ఆ తరువాతి వ్యాపార ఒప్పందం సంఘటనలు అన్నీ ఈ వాదనకు బలం ఇస్తున్నాయి. ఇరాన్ అమెరికా యుద్ధ విరామంలో కూడా పాక్ చురుకుగా పాల్గొనడంతో, అమెరికా పూర్తిగా పాక్‌కు అనుకూలంగా, భారత్‌పై ఒత్తిడి తెస్తుందా అనే ప్రశ్న తలెత్తుతుంది. ఈ అనధికార సమావేశాలు జరగడం కొత్తేమీ కాదు. కానీ ఒక్కసారిగా పాక్ భారత్‌ల మధ్య ఒక సంవత్సర కాలంలో 6 సార్లు ఈ సమావేశాలు జరగడం, భారత తరఫున మాజీ ఆర్మీ చీఫ్ మనోజ్ ముకుంద నరవానే, మాజీ దౌత్యవేత్త రుచి ఘనశ్యామ్, బిజెపి నాయకులు రామ్‌మాధవ్ పేర్లు ప్రస్తావించబడ్డాయి. పాకిస్తాన్ తరఫున రహమాన్, సజ్జయిడ్ హైదర్ ఖాన్, పూర్వ ఐఎస్ఐ నేతలు తదితరుల పేర్లు మీడియాలో వచ్చాయి. ట్రాక్ 1.5, ట్రాక్ -2 దౌత్యం అధికారిక ప్రభుత్వ చర్చలుకావు. మాజీ దౌత్యవేత్తలు, రిటైర్డ్ సైనికాధికారులు, వ్యూహాత్మక వ్యవహారాల నిపుణులు, థింక్ ట్యాంక్‌ల ప్రతినిధులు పాల్గొని పరస్పర అభిప్రాయాలు పంచుకునే వేదికగా వీటిని భావిస్తారు. ప్రపంచంలోని అనేక సంక్షోభ ప్రాంతాల్లో ఇలాంటి చర్చలు గతంలో కూడా జరిగాయి.

## సమాజానికి అర్జున్ సమాచారం దినపత్రిక సంపాదకుడు లింగం రాజయ్య సందేశం.





**అర్జున్ సమాచారం జులై 04 మంచిర్యాల ప్రతినిధి:**

ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికా విలేఖరి పాత్ర అత్యంత బాధ్యతాయుతమైనది. విలేఖరి రాసే ప్రతి వార్త సమాజంపై ప్రభావం చూపుతుంది. అందువల్ల నిజాయితీ, నిష్పాక్షికత, వాస్తవాల నిర్ధారణ, ప్రజా ప్రయోజనం అనే నాలుగు సూత్రాలను ఎప్పుడూ విడిచిపెట్టకూడదని అర్జున్ సమాచారం దినపత్రిక సంపాదకుడు లింగం రాజయ్య పేర్కొన్నారు. విలేఖరి ఏ వ్యక్తికీ అనుకూలంగా గానీ, వ్యతిరేకంగా గానీ వ్యవహరించకుండా వాస్తవాలను మాత్రమే ప్రజల ముందుకు తీసుకురావాలి. విన్న మాటను వార్తగా ప్రచురించడం కాదు, ప్రతి సమాచారాన్ని ఆధారాలతో నిర్ధారించి ప్రజలకు అందించడమే నిజమైన పాత్రికేయ ధర్మమని ఆయన అన్నారు. సంచలనాల కోసం అసత్యాలు, అతిశయోక్తులు, అవమానకర వ్యాఖ్యలు ప్రచురించడం వల్ల వ్యక్తుల ప్రతిష్ఠ దెబ్బతినడమే కాకుండా పత్రికా రంగంపై ప్రజల విశ్వాసం కూడా తగ్గిపోతుందని చెప్పారు. తప్పు జరిగితే దానిని సరిదిద్దే ధైర్యం కూడా విలేఖరిలో ఉండాలని సూచించారు. ప్రజల సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్లడం, అవినీతి, అక్రమాలు, అన్యాయాలను నిర్భయంగా వెలికితీయడం, బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయడం విలేఖరి ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. అదే సమయంలో నిరాధార ఆరోపణలు, వ్యక్తిగత కక్షలు, రాజకీయ ఒత్తిళ్లు, ప్రలోభాలకు లొంగకుండా వృత్తి నైతిక విలువలను కాపాడాలని పిలుపునిచ్చారు. విలేఖరి కలం సమాజ నిర్మాణానికి ఉపయోగపడాలి తప్ప సమాజాన్ని విభజించే ఆయుధంగా మారకూడదని ఆయన స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసమే విలేఖరికి అతిపెద్ద గుర్తింపు అని, ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలంటే నిజం, నిబద్ధత, సేవాభావం అనే విలువలను జీవితాంతం పాటించాలని లింగం రాజయ్య సూచించారు. పాత్రికేయ వృత్తి ఉద్యోగం మాత్రమే కాదని, అది సమాజానికి చేసే సేవ అని పేర్కొంటూ ప్రతి విలేఖరి తన కలాన్ని ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించినప్పుడే పత్రికా రంగానికి మరింత గౌరవం, విశ్వసనీయత లభిస్తుందని ఆయన తెలిపారు.



అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

# ఆట



## లైంగిక ఆరోపణలతో చిక్కుల్లో పడ్డ కేప్ వెర్డే

2026 ఫిఫా ప్రపంచ కప్?లో నాకౌట్ దశకు అర్హత సాధించి చరిత్ర సృష్టించిన కేప్ వెర్డే ఇప్పుడు చిక్కుల్లో చిక్కుకుంది. ఆ జట్టు కెప్టెన్ ర్యాన్ మెండిస్‌పై అత్యాచార ఆరోపణలు వచ్చాయి. రౌండ్ 32లో అర్జెంటీనాతో మ్యాచ్?కు సిద్ధమవుతున్న ఈ సమయంలో మెండిస్‌పై ఈ సంచలన ఆరోపణలు కేప్ వెర్డే టీమ్?ను కుదిపేస్తున్నాయి. అయితే లైంగిక వేధింపుల ఆరోపణలను తాము తీవ్రంగా పరిగణిస్తున్నామని, సంబంధింత అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామని ఫిఫా తెలిపింది. ఈ విషయాన్ని బ్రెజిల్?కు చెందిన 'గ్లోబో' మీడియా సంస్థ నివేదించింది. ఆ నివేదిక ప్రకారం ఈ ఘటన 2026 మార్చిలో జరిగింది. ఈ ఏడాది న్యూజిలాండ్‌లో జరిగిన ఫిఫా సిరీస్ టోర్నమెంట్?లో కేప్ వెర్డే టీమ్ ట్రాన్స్‌లేటర్?గా పనిచేస్తున్న తనపై మార్చి 27న మెండిస్ అత్యాచారం చేశాడని బ్రెజిలియన్ మహిళ ఫిర్యాదు చేసింది. ఆక్లాండ్‌లోని తన హోటల్ గదిలోకి, ఆ ఆటగాడు బలవంతంగా చొరబడి, తనపై లైంగికంగా దాడి చేశాడని ఆ మహిళ ఆరోపణలు చేసింది. ఈ సంఘటనలో ఆమె తీవ్రంగా గాయపడినట్లు వైద్య పరీక్షలు తేలిందని ఆ నివేదిక పేర్కొంది. ఆమె ఈ విషయాన్ని జట్టులోని ముగ్గురు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, వారు దీనిపై స్పందించలేదని గ్లోబో నివేదిక పేర్కొంది. బ్రెజిల్ మహిళ ఆరోపణలపై ఫిఫా స్పందించింది. ఈ విషయాన్ని సీరియస్?గా పరిగణిస్తున్నామని తెలిపింది. అలాగే ఈ విషయంలో న్యూజిలాండ్ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామని ఫిఫా తెలిపింది. అయితే ప్రస్తుతం ఈ అంశంపై దర్యాప్తు కొనసాగుతున్నందున ఈ సమయంలో దీనిపై మరింత వ్యాఖ్యానించబోమని ఫిఫా పేర్కొంది. కాగా, ఈ ఫిఫాలో అంచనాలు లేకుండా తొలిసారి ఎంట్రీ ఇచ్చిన కేప్ వెర్డే అందర్నీ ఆశ్చర్యపరుస్తూ నాకౌట్ దశకు అర్హత సాధించింది. గ్రూప్ దశలో ఒక్క మ్యాచ్? కూడా నెగ్గకుండానే ఆ జట్టు రౌండ్ ఆఫ్ 32కు వెళ్లడం విశేషం. గ్రూప్ ఎలో ఉన్న ఈ జట్టు ఇప్పటిదాకా మూడు మ్యాచ్?లు ఆడితే ఒక్క మ్యాచ్?లోనూ ఓటమి లేకుండా అన్నీ డ్రా చేసుకుంది. తొలుత ఛాంపియన్ జట్టు స్పెయిన్?ను అద్భుతంగా నిలువరించింది. ఆ జట్టును ఒక్క గోల్? కొట్టకుండా అడ్డుకొని మ్యాచ్ డ్రా చేసుకుంది. ఆ తర్వాత వరుసగా ఉరుగ్వే, సౌది అరేబియాతో మ్యాచ్?ను కూడా డ్రా చేసుకుంది. దీంతో గ్రూప్ ఎ నుంచి నాకౌట్ దశకు వెళ్లింది. ఇక రౌండ్ ఆఫ్ 32లో కేప్ వెర్డే బలమైన అర్జెంటీనాను ఢీ కొట్టనుంది. ఈ మ్యాచ్ జూలై 4 న ఉదయం 3:30 జరగనుంది. ఈ ప్రపంచ కప్‌లో జరిగిన మూడు గ్రూప్ దశ మ్యాచ్‌లలోనూ మెండిస్ అద్భుత ప్రదర్శన కనబరిచాడు.



## ఉత్కంఠ పోరులో కెనడా రికార్డు విజయం

ఫిఫా ప్రపంచకప్ 2026 నాకౌట్ పోరులో కెనడా చరిత్ర సృష్టించింది. ఆదివారం జరిగిన ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో కెనడా 1-0 గోల్స్ తేడాతో సౌతాఫ్రికాను ఓడించి, ప్రపంచకప్‌లో మొట్టమొదటిసారిగా 'రౌండ్ ఆఫ్ 16'లోకి దూసుకెళ్లింది. మ్యాచ్ చివరి నిమిషంలో కెనడా మిడ్‌ఫీల్డర్ స్టీఫెన్ యూస్టాకియో కొట్టిన గోల్ ఆ జట్టుకు చారిత్రాత్మక విజయాన్ని అందించింది. మ్యాచ్ ప్రారంభం నుంచే ఇరు జట్లు గోల్ కోసం హోరాహోరీగా తలపడ్డాయి. తొలి అర్ధభాగంలో సౌతాఫ్రికా జట్టు అటాకింగ్ గేమ్ ఆడుతూ కెనడా డిఫెన్స్‌ను పరీక్షించింది. అయితే, ఫైనల్ పాస్‌లు సరిగ్గా అందకపోవడంతో వారు గోల్ చేసే సువర్ణ అవకాశాలను చేజార్చుకున్నారు. మరోవైపు ఫస్ట్ హాఫ్ ముగిసే సమయానికి కెనడాకు వరుసగా రెండు గోల్స్ చేసే అవకాశాలు వచ్చాయి. కానీ, సౌతాఫ్రికా గోల్‌కీపర్ రోన్వెన్ విలియమ్స్ అద్భుతంగా సేవ్ చేశాడు. రెండో అర్ధభాగంలో కెనడా ఆటపై పూర్తి నియంత్రణ సాధించింది. మ్యాచ్ 75వ నిమిషంలో కెనడా స్టార్ ప్లేయర్ అల్ఫోన్సో డేవిస్ మైదానంలోకి అడుగుపెట్టడంతో జట్టులో సరికొత్త ఉత్సాహం వచ్చింది. డేవిస్ రాకతో కెనడా అటాకింగ్ వేగవంతం చేసింది. మ్యాచ్ డ్రాగా ముగిసి ఎక్స్‌ట్రా టైమ్‌కు వెళ్తుందని అభిమానులు భావిస్తున్న తరుణంలో, 92వ నిమిషంలో నాటకీయ పరిణామం చోటుచేసుకుంది. సౌతాఫ్రికా డిఫెండర్లు బంతిని క్లియర్ చేయడంలో చేసిన చిన్న పొరపాటును యూస్టాకియో అద్భుతంగా వాడుకున్నాడు. బాక్స్ అంచున తనకు దొరికిన బౌన్సింగ్ బాల్‌ను గోల్ పోస్ట్ లెఫ్ట్ కార్నర్‌లోకి పంపాడు. సౌతాఫ్రికా కీపర్ ఎంత ప్రయత్నించినా ఆ బంతిని ఆపలేకపోయాడు. ఈ ఏకైక గోల్‌తో కెనడా విజయం ఖరారైంది. మరోవైపు, ఈ ఓటమితో దక్షిణాఫ్రికా జట్టు టోర్నీ నుంచి నిష్క్రమించినప్పటికీ, తమ ఫుట్‌బాల్ చరిత్రలోనే మొదటిసారి ప్రపంచకప్ నాకౌట్ దశకు చేరుకుని గర్వంగానే వెనుదిరిగింది. అమెరికా, కెనడా, మెక్సికో దేశాల సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న 'ఫిఫా ప్రపంచకప్ 2026' సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. శనివారంతో ముగిసిన టోర్నీ గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లను వీక్షించేందుకు ప్రపంచవ్యాప్తంగా రికార్డు స్థాయిలో అభిమానులు తరలివచ్చారు. కేవలం గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లకే రికార్డు స్థాయిలో 46 లక్షలకు పైగా మంది అభిమానులు స్టేడియాలకు హాజరైనట్లు అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య అధికారికంగా ప్రకటించింది. ఫుట్‌బాల్ చరిత్రలోనే ఇదివరకు ఎన్నడూ లేనంత మంది ప్రేక్షకులు ఈ లీగ్ మ్యాచ్‌లను ప్రత్యక్షంగా వీక్షించారని ఫిఫా తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా వెల్లడంచింది. ఫిఫా ప్రపంచకప్ 2026 సాధిస్తున్న అపూర్వ విజయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హర్షం వ్యక్తం చేశారు.




## రోహిత్ శర్మ సక్సెస్ సీక్రెట్ ఇదే..

క్రికెట్ మైదానంలో పరుగుల వరద పారించే టీమిండియా స్టార్ ఓపెనర్, హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ బ్యాటింగ్ స్టైల్‌కు కోట్లాది మంది అభిమానులున్నారు. అయితే కఠోర శ్రమ, అద్భుతమైన ప్రతిభతో పాటు రోహిత్ సక్సెస్ వెనుక కొన్ని సీక్రెట్స్, నమ్మకాలు ఉన్నాయనే విషయం మీకు తెలుసా? ఆటగాళ్ల నమ్మకాలు.. హిట్‌మ్యాన్ సెంటిమెంట్లు..: క్రికెట్ ప్రపంచంలో ప్రతిభ ఎంత ముఖ్యమో.. అదృష్టం కూడా అంతే కీలకమని చాలామంది ఆటగాళ్లు నమ్ముతుంటారు. మైదానంలోకి అడుగుపెట్టే ముందు ఒక్కొక్కరికి ఒక్కో రకమైన అలవాటు లేదా సెంటిమెంట్ ఉంటుంది. పూర్వకాలం నుంచి నేటి తరం ఆటగాళ్ల వరకు ఏదో ఒక నమ్మకాన్ని గుడ్డిగా అనుసరిస్తూనే ఉన్నారు. మన భారత జట్టు మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ కూడా ఇందుకు మినహాయింపు కాదు. తన సుదీర్ఘ క్రికెట్ కెరీర్‌లో ఎన్నో అద్భుత విజయాలు సాధించిన రోహిత్.. ప్రతి మ్యాచ్‌కు ముందు మూడు ప్రత్యేకమైన అలవాట్లను, సెంటిమెంట్లను తూచా తప్పకుండా పాటిస్తుంటారు. కాఫీ గ్లాసుతోనే రోహిత్ రోజు షురూ..: రోహిత్ శర్మ రోజువారీ జీవితంలో కాఫీకి ఒక ప్రత్యేక స్థానం ఉంది. మ్యాచ్ ఉన్న రోజు ఉదయం నిద్ర లేవగానే హిట్‌మ్యాన్ కచ్చితంగా కాఫీ గ్లాసుతోనే తన రోజును ప్రారంభిస్తారు. ఉదయాన్నే కాఫీ తాగడం వల్ల ఆ రోజంతా తనకు ఎంతో అదృష్టం కలిసివస్తుందని రోహిత్ బలంగా నమ్ముతారు.

# అభివృద్ధి కార్యాక్రమాల్లో వేగం పెంచాలి



## క్యూర్ పరిధిలో అర్బన్ హౌసింగ్ కు అత్యంత ప్రాధాన్యత

### రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలకు ఆధునిక శాశ్వత భవనాలు

### ప్రభుత్వ ప్రాధాన్యతల అమలులో సమన్వయంతో పనిచేయాలి

### అధికార యంత్రాంగానికి మంత్రి పొంగులేటి దిశానిర్ధేశం

హైదరాబాద్,

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో వేగం పెంచాలని, ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. క్యూర్ పరిధిలో అఫర్డబుల్ ఎల్ఐజి అర్బన్ హౌసింగ్ స్కీమ్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాల నిర్మాణంపై శనివారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా పేదల సొంతింటి కలను నెరవేర్చాలన్న సంకల్పంతో గ్రామీణ ప్రాంతాలలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం విజయవంతమైంది. ఇది దేశానికే ఆదర్శంగా నిలిచింది. ఇదే స్ఫూర్తిని క్యూర్ పరిధిలో చేపట్టబోయే అఫర్డబుల్ ఎల్ఐజి అర్బన్ హౌసింగ్ పై కూడా చూపించాలన్నారు. క్యూర్ పరిధిలో పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకొని పేదలు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు సమీపంలో ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఆలోచనల మేరకు రెవెన్యూ , హౌసింగ్ విభాగాల అధికారులు సమిష్టిగా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వీలైనంత త్వరితగతిన పేదలకు ఇళ్లు అందించే విధంగా స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఇప్పటికే ఖరారైన స్థలాలలో పొజిషన్ తీసుకొని ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన కార్యాచరణను వేగవంతంగా రూపొందించాలి. ఇంకా కొన్ని నియోజకవర్గాలలో స్థలాలను గుర్తించి తక్షణమే ఖరారు చేయాలి. క్యూర్ పరిధిలోని 26 నియోజకవర్గాలకు గాను ప్రతి నియోజకవర్గంలో తొలి విడతలో 500 ఇళ్లు నిర్మిస్తున్నాం. ఈ ఇళ్లకు సంబంధించి టెండర్లను వీలైనంత త్వరలో ఖరారు చేస్తాం అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పది ఆర్డీవో, 107 తహశీల్దార్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్‌కు సంబంధించి రెండు డిఐజి , నాలుగు జిల్లా సబ్ రిజిస్ట్రార్ 52 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మిస్తున్నాం. ఈ భవనాలన్నీ ఒకే డిజైన్‌లో ఉంటాయన్నారు. ఈ భవనాలన్నీ ఒకే నమూనాలో, ఆధునిక సదుపాయాలతో, ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా నిర్మిస్తున్నాం. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ ఆదా, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలతో సోలార్ పార్కింగ్ సదుపాయాలు కల్పిస్తాం' అని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ కార్యదర్శి వి.పి. గౌతమ్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



# నిజామైన ప్రజానాయకుడు మన రేవంత్

### ప్రజల కోసం పరితపించే పెద్ద మనసు ఆయన సొంతం

### నిరంతరం పేదల సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్న వ్యక్తి

### మిడ్చిల్ సభలో సిఎం రేవంత్‌పై భట్టి ప్రశంసలు



నాగర్‌కర్నూలు,

తనను ఆదరించిన ప్రజల దీవెన పొందాలని, వారికి కృతజ్ఞతలు తెలపాలని వచ్చిన సిఎం రేవంత్ రెడ్డిది పెద్ద మనసని డిప్యూటి సిఎం భట్టి విక్రామార్క అన్నారు. ప్రజలకు సేవ చేయాలన్న తపన, పేదలను ఆదుకోవాలన్న ఆకాంక్ష రేవంత్ రెడ్డిలో ఉన్నాయని అన్నారు. రేవంత్‌ను దగ్గరగా చూసిన వ్యక్తిగా ఆయనలో ఉదాత్తమైన ఆశయాలు ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా మిడ్జిల్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. రెండు దశాబ్దాల క్రితం తనను జడ్పీటీసీగా దీవించిన ఈ ప్రాంత ప్రజల చెంతకు, నేడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా మారి కృతజ్ఞతలు చెప్పుకోవడానికి రావడం రేవంత్ రెడ్డి ఉన్నతమైన సంస్కారానికి నిదర్శనమని కొనియాడారు. కేవలం అధికారుల సలహాలకే పరిమితం కాకుండా, పేదోడి కష్టాలు స్వయంగా తెలిసిన నాయకుడిగా రేవంత్ రెడ్డి క్షేత్రస్థాయిలో అద్భుతమైన ప్రజాపాలన అందిస్తున్నారని, ప్రకృతి కూడా ఆశీర్వదించేంత మంచి సంకల్పంతో ఆయన నిరంతరం ప్రజల కోసమే పరితపిస్తున్నారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆకలి లేని సమాజమే లక్ష్యంగా కోటి పదిహేను లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని, అలాగే 27 లక్షల మంది విద్యార్థులకు పాఠశాలల్లో పౌష్టికాహారం అందించడం ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధతను చాటుతోందని భట్టి విక్రమార్క వివరించారు. నిరుపేదలకు అండగా ఇందిరమ్మ ఇళ్లు, మహిళల ఆర్థిక స్వావలంబన కోసం అక్కాచెల్లెమ్మలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ ప్రజా సంక్షేమమే అజెండాగా ఈ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. గత పాలకుల హయాంలో నిరంతరం భయంతో బతికిన తెలంగాణ ప్రజలకు, నేడు నిజమైన స్వేచ్ఛా స్వతంత్ర జీవనాన్ని ప్రసాదించిన ధీశాలి రేవంత్ రెడ్డి అని డిప్యూటీ సీఎం కొనియాడారు.

# ప్రజారోగ్య పరిరక్షణకు పకడ్బదీ చర్యలు

### ఆహార భద్రతను కట్టుదిట్టంగా అమలు

### డ్రగ్ కంట్రోలర్ , ఫుడ్ సేఫ్టీ విభాగాలు కలసి పనిచేయాలి

### అధికారులకు సిఎస్ సంజయ్ జాజూ ఆదేశం

హైదరాబాద్,

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజారోగ్య పరిరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఆహార భద్రతా నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయాలని, కల్తీ ఆహార పదార్థాలపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతరం తనిఖీలు చేపట్టాలని సిఎస్ పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో శనివారం సిఎస్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్ కంట్రోలర్ విభాగం, ఫుడ్ సేఫ్టీ విభాగాలు సమన్వయంతో పని చేస్తూ రాష్ట్రంలో ఆహార భద్రతా ప్రమాణాల అమలు, నాణ్యతలపై నిరంతరం తనిఖీలు నిర్వహించి ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటి వరకు ఉన్న రెండు విభాగాలను ఏకతాటిపై నడిపేందుకు తగిన ప్రతిపాదనలను వారం రోజుల్లోగా సిద్ధం చేయాలని సిఎస్ సూచించారు. దీంతో ఆయా విభాగాలు సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు అవకాశం ఉందన్నారు. ఇతర రాష్ట్రాలలో అమలు చేస్తున్న విధానాన్ని అధ్యయనం చేసి మన రాష్ట్రంలో కూడా తగిన విధంగా అమలు చేసేందుకు తగిన ప్రణాళికలను రూపొందించాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు నమోదైన కేసులు, వాటి పురోగతి, సిబ్బంది తదితర అంశాలపై చర్చించారు. సమావేశంలో సిఎం సలహాదారు, ఎక్స్–అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, డిజిపి సి.వి.ఆనంద్, సిఎంఒ ప్రిన్సిపల్ సెక్రటరీలు శేషాద్రి, ఎన్.శ్రీధర్, జిఎడి ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీం, అడిషనల్ డిజి(ఇంటెలిజెన్స్) విజయ్ కుమార్, వైద్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా చొంగ్తూ, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, వైద్యశాఖ కమిషనర్ సంగీతా, డ్రగ్ కంట్రోలర్ డిజి అవినాష్ మొహంతి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





# వర్షాభావ జిల్లాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించండి

### ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలను సిద్ధం చేయండి

### రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించండి

### కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్ సంజయ్ జాజు

హైదరాబాద్,


తక్కువ వర్షపాతం నమోదైన జిల్లాల అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లు సిఎస్ సంజయ్ జాజు ఆదేశించారు. వర్షభావ పరిస్థితులను అధిగమించేందుకు జిల్లాల వారీగా ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలను తక్షణమే సిద్ధం చేయాలని, దీనివల్ల రైతులకు ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వ్యవసాయం, ఆరోగ్యం, సురక్షిత తాగునీరు, విద్యా శాఖల పురోగతిపై సుదీర్ఘంగా సమీక్షించిన ఆయన, రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువుల సరఫరా జరిగేలా గట్టి నిఘా ఉంచాలని, పంటల వైవిధ్యం పై క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఇదే సమయంలో కాలానుగుణ వ్యాధుల నివారణకు వివిధ శాఖల మధ్య సమన్వయం తప్పనిసరని సీఎస్ స్పష్టం చేశారు. పారిశుధ్యం, దోమల నియంత్రణపై ప్రత్యేక చర్యలు చేపడుతూనే, వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలని, విద్యుత్ సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా కొరత లేకుండా సురక్షిత తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని కలెక్టర్లను ఆదేశించారు. విద్యా శాఖకు సంబంధించి, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన వంటశాలలకు అనువైన స్థలాలను గుర్తించి, అక్కడ మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేయాలన్నారు. ఈ ప్రాధాన్యతా అంశాలన్నింటినీ కలెక్టర్లు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, నిరంతర సమీక్షలు జరపాలని సీఎస్ సంజయ్ జాజు ఆదేశించారు.



# మందమర్రిలో విచ్చలవిడిగా విద్యా వ్యాపారం:

**అనుమతులు లేకుండానే ప్రైవేట్ పాఠశాలల ప్రారంభం!**

**మండల విద్యాధికారి మౌనంపై విద్యార్థి సంఘాల ఆగ్రహం.**




**అర్జున్ సమాచారం జులై 04 మంచిర్యాల ప్రతినిధి:**

మందమర్రి మండలంలో నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ విద్యాసంస్థల నిర్వహణ సాగుతున్నట్లు విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. అవసరమైన ప్రభుత్వ అనుమతులు లేకుండానే ఇటీవల పలు ప్రైవేట్ పాఠశాలలు ప్రారంభమయ్యాయని పేర్కొంటున్నాయి. సమాజ నమోదు ధ్రువీకరణ, జిల్లా విద్యాశాఖ గుర్తింపు, అగ్నిమాపక శాఖ నిరభ్యంతర పత్రం, భవన భద్రతకు సంబంధించిన అనుమతులు లేకుండానే తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అంశంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ విద్యార్థి సంఘాల నాయకులు కొద్ది రోజుల క్రితం మండల విద్యాధికారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదులు సమర్పించారు. అయినప్పటికీ ఇప్పటివరకు సంబంధిత పాఠశాలలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో విద్యార్థి సంఘాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. మండల విద్యాధికారి స్పందన లేకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని నాయకులు పేర్కొంటున్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రైవేట్ పాఠశాలలను నిర్వహిస్తే భారీ మొత్తంలో జరిమానా విధించే అవకాశం ఉన్నట్లు, అవసరమైతే ఆ విద్యాసంస్థలను మూసివేసే అధికారం విద్యాశాఖకు ఉన్నట్లు విద్యార్థి సంఘాలు గుర్తు చేస్తున్నాయి. అయినప్పటికీ ఇప్పటివరకు చర్యలు కనిపించకపోవడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**తప్పనిసరిగా ఉండాల్సిన అనుమతులు**

ప్రైవేట్ పాఠశాల ఏర్పాటు చేయాలంటే సంబంధిత యాజమాన్యం చట్టబద్ధంగా సమాజంగా నమోదు అయి ఉండాలి. విద్యాశాఖ గుర్తింపు, జిల్లా విద్యాధికారి అనుమతి, అగ్నిమాపక శాఖ నిరభ్యంతర పత్రం, భవన భద్రత ధ్రువీకరణ, నిర్దేశిత స్థల విస్తీర్ణం, విద్యార్థులకు అవసరమైన తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, ఆట స్థలం వంటి మౌలిక వసతులు తప్పనిసరిగా ఉండాలని నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి.

## తెలంగాణ సాయుధ పోరాట వీరుడు "దొడ్డి కొమురయ్య. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అర్జున్ సమాచారం జులై 04 మంచిర్యాల ప్రతినిధి:**

నిజాం నిరంకుశ పాలనలో ప్రజల సంక్షేమం, భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ సాయుధ ఉద్యమంలో దొడ్డి కొమురయ్య అలుపెరుగని పోరాటం చేశారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమరయ్య వర్ధంతి ఉత్సవాలకు వివిధ శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, వెనుకబడిన తరగతుల కులాల సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై దొడ్డి కొమురయ్య చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి పూలమాల వేసి ఘనంగా



నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో అణిచివేతకు గురవుతున్న ప్రజల ఆత్మగౌరవం, భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటం ఉద్యమంలో దొడ్డి కొమురయ్య వీరోచిత పోరాటం చేశారని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితులపై చైతన్యపరిచి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేశారని తెలిపారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం దొడ్డి కొమురయ్య చేసిన పోరాటం యువతకు మార్గదర్శకమని తెలిపారు. దేశ స్వాతంత్రం, ప్రజల సంక్షేమం కోసం విరోచితంగా పోరాడి, ప్రాణ త్యాగాలు చేసిన మహనీయుల చరిత్రను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీల భర్తీకి స్పాట్ కౌన్సిలింగ్.

## టి జి ఎస్ డబ్ల్యు ఆర్ ఐ ఈ ఎస్ సమన్వయకర్త రామ కళ్యాణి.

**అర్జున్ సమాచారం జులై 04 మంచిర్యాల ప్రతినిధి:**

2026 – 2027 విద్యా సంవత్సరమునకు గాను తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థచే నడుపబడుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం గ్రూపులలో మిగిలి ఉన్న ఖాళీలను భర్తీకి స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ / టి జి ఎస్ డబ్ల్యు ఆర్ ఐ ఈ ఎస్ సమన్వయకర్త రామ కళ్యాణి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని బాలుర (బెల్లంపల్లి, సిఓఈ జైపూర్, మంచిర్యాల, కాసిపేట)/ బాలికల (లక్షెట్టిపేట, చెన్నూర్, మందమర్రి, బెల్లంపల్లి) జూనియర్ కళాశాలల యందు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం గ్రూపులలో అతి కొద్ది ఖాళీలను, బాలికలచే భర్తీ చేయుటకు గాను, బాలికలకు లక్షెట్టిపేట లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, బాలురకు జైపూర్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ఈ నెల 6వ తేదీన స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన బాలికలు ఈ నెల 6వ తేదీ ఉదయం 9 గంటలకు




లక్షెట్టిపేటలో, బాలురు జైపూర్ లో తమ అర్హతలను తెలియజేసే ఒరిజినల్ సర్టిఫికెట్లు, నకలు ప్రతులతో హాజరు కావలసి ఉంటుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు దరఖాస్తుల రిజిస్ట్రేషన్, మధ్యాహ్నం 1 గంట తర్వాత మెరిట్ జాబితా ప్రకటన, 2 గంటల తర్వాత కౌన్సిలింగ్ నిర్వహించి, సీట్లు కేటాయించిన జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు రాష్ట్రంలో మార్చి, 2026 నిర్వహించిన పరీక్షలలో ఒకే ప్రయత్నంలో ఎస్.ఎస్.సి./ సి.బి.ఎస్.ఈ./ ఐ.సి.ఎస్.ఈ. ఉత్తీర్ణులై ఉండాలని, 10వ తరగతిలో వచ్చిన మార్కుల ప్రాతిపదికన మెరిట్ లో, కుల ప్రాతిపదికన, అడ్మిషన్లు కల్పించడం జరుగుతుందని, అభ్యర్థులు మంచిర్యాల / ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో దరఖాస్తు చేసుకోవాలని, 10వ తరగతిలో తెలుగు మీడియంలో చదివిన విద్యార్థులు కూడా ఇంగ్లీష్ మీడియం కళాశాలలలో దరఖాస్తు చేసుకోవచ్చని, ఒరిజినల్ ఎస్.ఎస్.సి. మార్కుల మెమో ప్రతిని కౌన్సెలింగ్ సమయంలో సమర్పించాలని, అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతంలో 2 లక్షల రూపాయలు, గ్రామీణ ప్రాంతంలో 1 లక్ష 50 వేల రూపాయల లోపు ఉండాలని, ఇందుకు సంబంధించిన ఆదాయ ధృవీకరణ పత్రాన్ని జనవరి 1, 2026 న / అంతకుముందు తేదీలో తహశీల్దార్ చే జారీ చేయబడి ఉండాలని తెలిపారు. అభ్యర్థుల వయస్సు ఆగస్టు 31, 2026 నాటికి 17 సంవత్సరాలు మించకూడదని, ఎస్.సి. అభ్యర్థులకు ఒక సంవత్సరం సడలింపు ఉంటుందని, అభ్యర్థులు కేటాయించిన సంస్థలో అడ్మిషన్ పొందే సమయంలో, విద్యార్హతలకు సంబంధించిన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు, సంబంధిత తహశీల్దార్ జారీ చేసిన ఒరిజినల్ కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలను సమర్పించాలని, 2026–27 తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల అర్హత పరీక్ష రాసినటువంటి బాల బాలికలకు ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇదివరకు జోనల్ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారు, వివిధ కళాశాలలో దరఖాస్తు సమర్పించిన వారు కూడా స్పాట్ కౌన్సిలింగ్ కు హాజరుకావాలని, అడ్మిషన్ పొందిన వారు మరుసటి రోజు కళాశాలలో చేరవలసి ఉంటుందని తెలిపారు. ఈ నెల 10వ తేదీ నాటికి ఒరిజినల్ సర్టిఫికెట్లు సమర్పించని యెడల అడ్మిషన్ రద్దు చేయబడుతుందని తెలిపారు.

## "తొలిముద్ద"అల్పాహారం కార్యక్రమంలో పాల్గొన్న. ఎమ్మెల్యేడా,,తెల్లం.వెంకట్రావు,

తెలంగాణరాష్ట్రప్రభుత్వంప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న"తొలిముద్ద"



అల్పాహారంకార్యక్రమందుమ్ముగూడెంమండలం,నరసాపురంఅ ంగన్‌వాడీకేంద్రంలోఘనంగానిర్వహించబడింది. ఈ కార్యక్రమానికిభద్రాచలంగౌరవ ఎమ్మెల్యేడా,,తెల్లంవెంకట్రావు,భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి తెల్లం.సీతమ్మ,ముఖ్య అతిథులుగా హాజరై అంగన్‌వాడీ చిన్నారులకు తొలిముద్దకార్యక్రమాన్నిప్రారంభించారు. ఈసందర్భంగాచిన్నారులఆరోగ్యం,పోషకాహారం,వారి భవిష్యత్తు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వంఅత్యంత ప్రాధాన్యతఇస్తోందనిఎమ్మెల్యేతెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లానాయకులు,మండలనాయకులు,సీనియర్. నాయకులు,సర్పంచులు,ఉపసర్పంచులు,మాజీజెడ్పీటీసీలు,మాజీఎంపీటీసీలు,వ ాజీసర్పంచులు,అనుబంధసంఘాలనాయకులు,కాంగ్రెస్. కార్యకర్తలుమరియుప్రజలుపెద్దసంఖ్యలోపాల్గొనికార్యక్రమాన్నివిజయవంతంచేశారు. ఈకార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీదుమ్ముగూడెంమండలకాంగ్రెస్. పార్టీఅధ్యక్షులుతెల్లం. హరి,హృదయపూర్వకధన్యవాదాలుతెలియజేసారు.

## ప్రజా విప్లవ గాయకుడు కామ్రేడ్ అరుణోదయ... నాగన్నకు ఇవే మా జోహార్లు

ఖమ్మం : తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్



సంఘం రాష్ట్ర కార్యదర్శి డా కె వి కృష్ణారావు అరుణోదయ... నాగన్న పార్థిక దేహాన్నికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు . ప్రజా సాంస్కృతిక ఉద్యమం పట్ల ఆయనకున్న నిబద్ధత చాలా గొప్పదని ఆయన మరణం బహుజనులకు తీరని లోటని పేద కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొన్న మహనీయుడని ఆయన జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకం ఆయన ఆటపాటలతో సమాజాన్ని మేల్కొల్పి పేదవాడి గుండెలో వెలుగై నిలిచారని అన్నారు . ఈ కార్యక్రమంలో పగడాల నరేందర్ , బొబ్బిలి భరత్ చంద్ర , బానోతు భద్రు నాయక్ , అనిల్ కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు .

## దాడి చేసిన సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ పై చర్యలు తీసుకోవాలి...

**మా అమ్మ నుండి తీసుకున్న 35 లక్షలు ఇప్పించాలి...**

**విలేకర్ల సమావేశంలో బాధితుల వేడుకోలు**

ఖమ్మం: తీసుకున్న డబ్బులు ఇవ్వమని అడిగినందుకు దాడి చేసిన సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ కేలోతు రమేష్ పై చర్యలు తీసుకుని, రూ...35 లక్షలు ఇప్పించాలని భాదితులు వేసుకున్నారు. శనివారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రఘునాధపాలెం మండలం జింకల తండా కు చెందిన బాణోత్ వాణి, బాణోత్ వెంకట్ మాట్లాడుతూ... తమ మాతృమూర్తి బాణోత్ పద్మ వద్ద ఖమ్మం గొల్లగూడెం రోడ్ లో ఉంటున్న సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ కేలోతు రమేష్ 35 లక్షలు అప్పు తీసుకున్నాడని తెలిపారు. రమేష్ సొంత తమ్ముడు కావడంతో తమ అమ్మ మధ్యవర్తిగా ఉండి కొంతమంది నుండి రమేష్ కు అప్పు ఇప్పించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు డబ్బులు ఇవ్వకుండా రమేష్ తప్పించుకుని తిరుగుతున్నాడని, డబ్బులు ఇచ్చిన వారి ఒత్తిడి ఎక్కువ కావడంతో గట్టిగా అడిగినట్లు తెలిపారు. డబ్బులు ఇస్తామని కబురు చేయడంతో జూన్ 27న వెళ్లగా మా వద్ద ఉన్న ప్రాంసరి నోట్లు చింపేసి బెదిరించాడని, దీనిపై నిలదీయడంతో తమపై దాడి చేసారని వాణి ఆవేదన వ్యక్తం చేసారు. పురుగుల మందు తాగి చావాలంటూ డబ్బాను మా అమ్మపైకి విసిరేసి దుర్భాషలాడాడని తెలిపారు. మనస్తాపం చెందిన మా అమ్మ




పద్మ పురుగు మందు తాగి ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతోందని పేర్కొన్నారు. ఈ ఘటనపై ఖానాపురం పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసామని , వారం రోజులైనా పోలీసులు పట్టించుకోవడం లేదని తెలిపారు. తమపై దాడి చేసిన రమేష్ పై చర్యలు తీసుకుని, అప్పుగా తీసుకున్న 35 లక్షలను ఇప్పించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

## భవన నిర్మాణం పూర్తయిన నర్సింగ్ కళాశాలను ఎందుకు ప్రారంభించడం లేదు. సిపిఎం

ప్రభుత్వ విద్యాసంస్థల భవనాల నిర్మాణాలు పూర్తయిన ఎందుకు ప్రారంభించడం లేదని ప్రభుత్వాన్ని జిల్లా అధికార యంత్రాంగాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి ప్రశ్నించారు. శనివారం ప్రభుత్వ విద్యా సంస్థల సమస్యలపై అధ్యయనంలో భాగంగా జిల్లా కేంద్రంలోని నిర్మాణం పూర్తయిన నర్సింగ్ కళాశాలను, నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలను, బీసీ బాలికల పాఠశాల, కళాశాల గురుకులాన్ని,జనరల్ వసతి గృహాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 25 కోట్ల వ్యయంతో నిర్మాణం పూర్తయిన నర్సింగ్ కళాశాలను ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. ఇంకెంత మంది విద్యార్థులు చనిపోతే కళాశాలను ప్రారంభిస్తారో ప్రభుత్వం అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే నాయకులకు అధికారులకు విద్యార్థులు గుర్తొస్తారా అని ప్రశ్నించారు. కళాశాలలో ఇప్పటికీ చిన్న చిన్న మైనర్ రిపేర్లు పూర్తి చేయ లేదన్నారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని తక్షణమే నర్సింగ్ కళాశాల భవనాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సుమారు 100 కోట్ల వ్యయంతో నిర్మితమవుతున్న మెడికల్ కళాశాల,వసతి గృహాలను, పరిపాలన భవనాన్ని పరిశీలించగా, అవి ఎప్పుడు పూర్తి అవుతాయో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. జిల్లాకు మెడికల్ కళాశాల మంజూరు చేసినప్పటికీ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయకపోవడం వల్ల, నిర్మాణం పూర్తయిన వాటిని ప్రారంభించకపోవడం వల్ల కళాశాలలు మంజూరు చేసిన ప్రయోజనం లేకుండా పోయిందన్నారు.


# వృద్ధాశ్రమంలో నిత్యావసరాల పంపిణీ

లయన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల ఆధ్వర్యంలో శనివారం నార్కట్‌పల్లిలోని ఆదరణ వృద్ధాశ్రమంలో నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. క్లబ్ ట్రెజరర్ పంతంగి కరుణాకర్ గౌడ్ కుమారుడు అఖిలేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆశ్రమంలోని వృద్ధులకు బియ్యం, కిరాణా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు నరసింహ గౌడ్, చార్టర్ ప్రెసిడెంట్ జనగాం రవీందర్ గౌడ్ మాట్లాడుతూ మానవ సేవనే ధ్యేయంగా లయన్స్ క్లబ్ ఇలాంటి సామాజిక కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తోందని, పుట్టినరోజులను సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం యువతకు ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు పొన్నం లక్ష్మయ్య గౌడ్, దంతూరి సైదులు గౌడ్, బెల్ద సత్యనారాయణ, రంగా వెంకటేశ్వర్లు, బాలాగోని రాజు గౌడ్, పల్ల వెంకటేశ్వర్లు, పబ్బతి సత్యనారాయణ, ఆశ్రమ నిర్వాహకులు శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

PRGI NO: TGTEL/25/A5514
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA





# హృతిక్ నుంచి రూ.400 కోట్ల భరణం .. నిజం చెప్పేసిన మాజీ భార్య సోదరి

బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ మరియు ఆయన మాజీ భార్య సుసానే ఖాన్ విడాకుల వ్యవహారం ఒకప్పుడు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ముఖ్యంగా 2014లో వీరిద్దరూ అధికారికంగా విడిపోయిన తర్వాత, సుసానే ఖాన్‌కు హృతిక్ రూ.400 కోట్ల భారీ భరణం చెల్లించాడనే వార్తలు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారంలోకి వచ్చాయి. అయితే ఈ ప్రచారాలన్నింటికీ తాజాగా సుసానే సోదరి, ప్రముఖ జ్యువెలరీ డిజైనర్ ఫరా ఖాన్ అలీ స్పష్టమైన సమాధానం ఇచ్చారు.ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన ఫరా ఖాన్ అలీ, సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న రూ.400 కోట్ల భరణం వార్తలను పూర్తిగా ఖండించారు. హృతిక్ నుంచి సుసానే ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని ఆమె స్పష్టం చేశారు.

# జారా బ్రాండ్‌పై త్రిష ఆగ్రహం..

దక్షిణాది స్టార్ హీరోయిన్ త్రిష కృష్ణన్ ప్రముఖ అంతర్జాతీయ ఫ్యాషన్ బ్రాండ్ జారా (ఖతీఖ) పై సోషల్ మీడియా వేదికగా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసిన దుస్తులు నాణ్యతలేకుండా రావడంతో పాటు వాటి నుంచి దుర్వాసన వస్తోందని ఆరోపిస్తూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఘాటుగా స్పందించారు. ప్రస్తుతం ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. త్రిష తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో, జారా నుంచి వరుసగా మూడు సార్లు వచ్చిన దుస్తుల నుంచి చెమట వాసన వస్తోందని పేర్కొన్నారు. డెలివరీకి ముందు ఉత్పత్తులను కనీసం సరిచూసి ప్యాక్ చేయాలని, అంతర్జాతీయ స్థాయి బ్రాండ్ నుంచి ఇలాంటి అనుభవం ఎదురవుతుందని ఊహించలేదని ఆమె వ్యాఖ్యానించారు.ఒక ప్రముఖ సెలబ్రిటీ ఇలాంటి ఫిర్యాదు చేయడంతో ఈ అంశం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. త్రిష పోస్టుకు స్పందించిన పలువురు నెటిజన్లు కూడా తమకు జారాతో ఎదురైన అనుభవాలను పంచుకుంటూ బ్రాండ్ సేవలపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ వ్యవహారంపై జారా సంస్థ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక స్పందన రాలేదు.





# రచ్చ గెలిచేందుకు రంగం సిద్ధం

అంబాజీపేట మ్యారేజి బ్యాండు, లిటిల్ హార్ట్స్ చిత్రాలతో యువతరం మనసులు దోచింది తెలంగాణ ముద్దుగుమ్మ శివానీ నాగారం. ఇంట ఎట్లాగూ గెలిచింది. ఇక రచ్చ గెలిచేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నది ఈ అందాలభామ. తమిళంలో టూరిస్ట్ ఫ్యామిలీ, విత్ లవ్ చిత్రాల ద్వారా అటు నటుడిగా, ఇటు దర్శకుడిగా కూడా గుర్తింపు తెచ్చుకున్న అభిషేక్ జీవంత్ హీరోగా, గౌతమ్ శివరామ్ దర్శకత్వంలో తమిళంలో రూపొందుతున్న చిత్రంలో శివానీ నాగారం కథానాయికగా ఎంపికైంది. యోగలక్ష్మి ఇందులో మరో కథానాయిక.డ్రామా కంపెనీ సమర్పణలో ఎ.బాలమురుగన్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణకు సంబంధించిన ఓ వీడియోను మేకర్స్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. 'తమిళంలో నేను చేస్తున్న తొలి సినిమా ఇది. నాకు చాలా ప్రత్యేకం. అభిషేక్‌తో కలిసి నటిస్తున్నందుకు ఆనందంగా ఉంది. తనెంతో ప్రతిభావంతుడు. ఇక శివరాజ్‌కుమార్‌సార్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడమే గొప్ప వరం' అంటూ ఆ వీడియోలో శివానీ నాగారం పేర్కొన్నది. ఈ సినిమా ఈ ఏడాదే విడుదల కానున్నది.





# 'మా ఇంటి బంగారం' బ్లూపర్స్ రిలీజ్.. సమంత ఫన్నీ మూమెంట్స్ వైరల్

స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు ప్రధాన పాత్రలో నటించిన మా ఇంటి బంగారం బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఫీమేల్–లీడ్ చిత్రాల్లో అత్యధిక వసూళ్లు సాధించిన తెలుగు సినిమాగా నిలిచిన ఈ మూవీ విజయోత్సాహంలో చిత్ర నిర్మాణ సంస్థ ప్రేక్షకుల కోసం ప్రత్యేక సర్‌ప్రైజ్ అందించింది. సినిమా నుంచి డిలీటెడ్ సీన్స్‌తో పాటు షూటింగ్ సమయంలో చోటుచేసుకున్న బ్లూపర్స్ వీడియోను విడుదల చేసింది. సినిమా కోసం చిత్రీకరించినప్పటికీ తుది వెర్షన్‌లో చోటు దక్కని కొన్ని సన్నివేశాలను ఈ వీడియోలో చూపించారు. అలాగే షూటింగ్ సమయంలో నటీనటులు చేసిన చిన్న చిన్న పొరపాట్లు, సరదా సంఘటనలు, ఫన్నీ మూమెంట్స్‌ను కూడా ఇందులో పొందుపరిచారు.

# అమీర్‌ఖాన్ 'లాల్‌కార్'

'లగాన్' వంటి కల్ట్‌క్లాసిక్ ఫిల్మ్ తర్వాత దర్శకుడు అశుతోష్ గోవారికర్‌తో అగ్ర హీరో అమీర్‌ఖాన్ చేయబోతున్న తాజా సినిమా దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షిస్తున్నది. 'లగాన్' విడుదలై 25 ఏళ్లు పూర్తయింది. ఈ నేపథ్యంలో ఈ దర్శకహీరోలిద్దరూ మరో క్రికెట్ నేపథ్య చిత్రానికి సిద్ధమవుతుండటం విశేషం. స్వతంత్ర భారత్ తొలి క్రికెట్ సారథిగా, భారతీయ క్రికెట్ పితామహుడిగా కీర్తిగడించిన లాలా అమర్‌నాథ్ స్ఫూర్తివంతమైన జీవిత కథతో ఈ సినిమా తెరకెక్కనుంది






# ఆ క్రూరత్వం తెలిస్తే ఆశ్చర్యపోతారు

ఎన్టీఆర్ 'డ్రాగన్' సినిమా షూటింగ్ గప్‌చుప్‌గా జరిగిపోతున్నది. సినిమా షూటింగ్ ప్రారంభంలో ఎన్టీఆర్ కెరీర్‌లోనే బెస్ట్ మూవీగా 'డ్రాగన్' నిలుస్తుందని సినిమాపై అభిమానుల్లో అంచనాలు పెంచారు దర్శకుడు ప్రశాంత్‌నీల్. తాజాగా ఆయన అభిమానులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో 'డ్రాగన్' గురించి, అందులోని ఎన్టీఆర్ పాత్ర గురించి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. దాంతో 'డ్రాగన్'పై అభిమానుల్లో అంచనాలు రెట్టింపయ్యాయి. ఆయన మాట్లాడుతూ 'అయిదేళ్ల క్రితం 'డ్రాగన్' కథ చెప్పేందుకు తారక్‌ని కలిశాను. కథంతా విన్న తర్వాత నిర్ణయం తెలిపేందుకు తను కాస్త ఇబ్బంది పడ్డట్టు అనిపించింది. ఈ కథను ఓకే చేయడం నిజంగా కఠినమైన నిర్ణయం.

# భీమారం కేజీబివి నాన్-టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం:

**భీమారం(మంచిర్యాల), అర్జున్ సమాచారం :జులై 4**

భీమారం మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబివి )లో ఖాళీగా ఉన్న నాన్-టీచింగ్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేయడానికి అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి (ఎంఈఓ) జి. శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. అసిస్టెంట్ కుక్ (01) పోస్ట్ కి 7వ తరగతి ఉత్తీర్ణత కలిగిన మహిళలు అర్హులు మరియు డే వాచ్ ఉమెన్ (01) కి 10వ తరగతి ఉత్తీర్ణత సాధించి, భద్రతా శిక్షణ పొందిన మహిళలకు ప్రాధాన్యత ఉంటుంది. అర్హత గల అభ్యర్థులు ఈ నెల 06-07-2026 నుండి 10-07-2026 సాయంత్రం 4:00 గంటల లోపు తమ దరఖాస్తులను భీమారంలోని మండల విద్యాధికారి (ఎంఈఓ ) కార్యాలయంలో అందజేయాలని కోరారు. గడువు దాటిన తర్వాత లేదా అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులను తిరస్కరించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు 90002269667 లేదా 9949448018 నంబర్లలో సంప్రదించవచ్చని ఎంఈఓశ్రీనివాస్ పేర్కొన్నారు.

# జాతీయ సహకార వారోత్సవాల్లో సహకార పతాకావిష్కరణ:



**అర్జున్ సమాచారం జులై 04 మంచిర్యాల ప్రతినిధి:**

జాతీయ సహకార వారోత్సవాల సందర్భంగా కోటపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సహకార పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు పెద్దపోలు సాంబాగౌడ్ పతాకాన్ని ఎగురవేశారు. సంఘ ప్రధాన కార్యనిర్వహణ అధికారి రత్న లక్ష్మారెడ్డి, పిల్లి సత్తన్న, తనుగుల రాజలింగు, పసునూటి రాజేశ్వర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్య బద్య నాయక్, కోటపల్లి మండల సామాజిక మాధ్యమాల ప్రతినిధులు బాపు నాయక్, అరుణ్ నాయక్, రైతులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు. సహకార సంఘాల బలోపేతానికి ప్రతి రైతు సహకార స్ఫూర్తితో ముందుకు సాగాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు.

# కారంతో అన్నమే దిక్కు.. చెన్నూరు వసతి పాఠశాలలో విద్యార్థుల ఆకలి గోడు!

## సరిపడా భోజనం లేక కారంతో పూట గడుపుతున్న విద్యార్థులు.. యాజమాన్య నిర్లక్ష్యంపై విమర్శలు

**అర్జున్ సమాచారం, జులై 4, మంచిర్యాల ప్రతినిధి:**

మంచిర్యాల జిల్లా చెన్నూరు ప్రభుత్వ మైనారిటీ వసతి పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థులకు సరిపడా ఆహారం వండకపోవడంతో పలువురు ఆకలిని తీర్చుకోవడానికి కారంతో అన్నం తింటూ పూట గడుపుతున్న పరిస్థితి నెలకొన్నట్లు సమాచారం. ఈ ఘటన వెలుగులోకి రావడంతో తల్లిదండ్రులు, ప్రజా సంఘాల ప్రతినిధులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించేందుకు ప్రతి సంవత్సరం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అలాంటి లక్ష్యాలు అమలుకావడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సమతుల్య ఆహారం అందించాల్సిన బాధ్యత పాఠశాల యాజమాన్యంపై ఉన్నప్పటికీ, ఆ బాధ్యతను విస్మరించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. విద్యార్థులకు తగిన పరిమాణంలో కూరలు, పప్పు, ఇతర ఆహార పదార్థాలు అందకపోవడంతో ఆకలి తీర్చుకునేందుకు కేవలం కారంతో అన్నం తినాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిసింది. చిన్నారుల ఎదుగుదలలో పోషకాహారం కీలకమైన సమయంలో ఇలాంటి పరిస్థితులు నెలకొనడం పట్ల తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వసతి పాఠశాలలో ఆహార నాణ్యత, భోజన పరిమాణంపై అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించాలని, విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అన్ని వంటకాలు అందేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. నిర్లక్ష్యానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కూడా డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే విచారణ చేపట్టి వాస్తవాలను వెలికితీయాలని, విద్యార్థులకు ఇకపై ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన భోజన ఏర్పాట్లు చేయాలని తల్లిదండ్రులు, ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు. విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమం విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



# జులై 15లోపు వేతనాలు పెంచాలి.. లేదంటే నిరవధిక సమ్మె

## జిల్లా శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని పిలుపు!.



**అర్జున్ సమాచారం జులై 04 మంచిర్యాల ప్రతినిధి:**

వైద్యశాఖలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగుల వేతనాలను జులై 15లోపు పెంచాలని, లేనిపక్షంలో జులై 20 తర్వాత నిరవధిక సమ్మె చేపడతామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ హెచ్చరించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, రోగుల సంరక్షణ సిబ్బంది, శుభ్రత కార్మికులు, ఇతర ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య కళాశాలలు, ప్రత్యేక వైద్య సేవల ఆసుపత్రుల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగులకు న్యాయమైన వేతనాలు కల్పించాలని డిమాండ్ చేశారు. జులై 15లోపు వేతనాల పెంపుపై స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోతే జులై 20 తర్వాత నిరవధిక సమ్మెకు దిగుతామని ప్రకటించారు. జులై 25, 26 తేదీలలో మంచిర్యాల పట్టణంలో జిల్లా స్థాయి వైద్య విజ్ఞాన శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆ శిక్షణ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు జిల్లాలోని కార్మికులు, ఉద్యోగులు, ప్రజాస్వామ్యవాదులు, అధికారులు తమ వంతు ఆర్థిక, నైతిక సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జానకి, రమేష్, ఆసుపత్రి కార్మిక సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, కార్మికులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు: తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరవీరుడికి ఘన నివాళి



**భీమారం(మంచిర్యాల), జులై 4 (అర్జున్ సమాచారం):**

తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతి వేడుకలు శనివారం భీమారం మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ హాజరై, కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం, సాయుధ పోరాటంలో వీరమరణం పొందిన తొలి అమరవీరుడు, గొప్ప మహనీయుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. ఆయన త్యాగం వృథా పోలేదని, కొమురయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క గొల్ల కురుమ సోదరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా గొల్ల కురుమలు అందరూ ఏకతాటిపైకి వచ్చి దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలన్నా రు. ఇందులో భాగంగానే కరీంనగర్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ ఆధ్వర్యంలో కూడా వర్ధంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో చిల్లారపు సంతోష్ యాదవ్ (మంచిర్యాల జిల్లా అధ్యక్షులు),మెండ మల్లేష్ యాదవ్ (నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి),వేల్పుల పర్వతాలు యాదవ్,(మండల గౌరవ అధ్యక్షులు),రేషవేణి శ్రీనివాస్ యాదవ్ (ఎల్ఐసి ఏజీఎం),కేశవేణి సత్యనారాయణ యాదవ్ (మండల ప్రధాన కార్యదర్శి),ధారవేణి తిరుపతి యాదవ్ (ఉపాధ్యక్షులు), మరియు ముఖ్య నాయకులు కొమ్ము కుమార్ యాదవ్, కత్తర్ల సాగర్ యాదవ్, శివా యాదవ్ తదితరులు పాల్గొని దొడ్డి కొమురయ్య స్మారకార్థం ప్రసంగించారు.

# ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యల పరిష్కారం కోరుతూ తహశీల్దార్ కి తపస్ (టిపియుయెస్ ) నాయకుల విన్నపపత్రం అందజేత.

**భీమారం(మంచిర్యాల), (అర్జున్ సమాచారం):జులై 4**

ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వైఖరిని నిరసిస్తూ, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియుయెస్ ) ఉద్యమకార్యచరణ ప్రకటించింది. దీనిలో భాగంగా జులై 4న మండల స్థాయిలో ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలైన పెండింగ్ డి ఏ లు , పి ఆర్ సి అమలు, సి పి సి రద్దు, పెండింగ్ డి ఏ బకాయిలు, ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోరుతూ ముఖ్యమంత్రి కి చేరవేయాలని కోరుతూ భీమారం మండల తహశీల్దార్ కి విన్నతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తపస్ భీమారం మండల అధ్యక్షులు (శ్రీ దుర్గం చందు ) మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ లేని విధముగా 6 డి ఏ లు పెండింగ్ , పి ఆర్ సి ప్రకటించాల్సిన కాలం దాటిపోయిన 3 సంవత్సరాలైనా ఇంకా ప్రకటించకపోవడం, డి ఏ బకాయిలను 30 రోజుల వాయిదా పద్ధతిలో చెల్లించడం చాలా అన్యాయమని ఆక్షేపించారు. అధికారికంగా పరిష్కరించాల్సిన సమస్యలను గాలికి వదిలేసి ఉపాధ్యాయులకు మధ్యాహ్న భోజనం అందిస్తాం అంటూ ప్రజల్లో చులకన చేయడం మానుకోవాలని, మరియు ఇకనైనా కాలయాపన చేయకుండా సి పి ఎస్ రద్దుచేయడం, డి ఏ లు , పి ఆర్ సి ప్రకటించి, పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో టిపియుయెస్ మండల ప్రధాన కార్యదర్శి, సతీష్ కుమార్, ఉపాధ్యక్షుడు రవీంద్రాచారి, జిల్లా నాయకుల సంతోష్, మహేష్ , ఎస్ఎస్ఏ ఉద్యోగులు, తపస్ సభ్యులు, ఉపాధ్యాయ ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.




# జగిత్యాల గడ్డ మీద అన్న సంజయ్ అన్న బర్త్ డే పాట ను ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



**అర్జున్ సమాచారం జులై 4జగిత్యాల ప్రతినిధి :**

2వ వార్డు కౌన్సిలర్ దయల చంద్రకళ శంకర్,కొడుకు పట్టణ యూత్ అధ్యక్షులు దయల శరత్,కూతురు శ్రీనిక గార్ల ఆధ్వర్యం లో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ బర్త్ డే జులై 6 సందర్భంగా రూపొందించిన జగిత్యాల గడ్డ మీద అన్న సంజయ్ అన్న పాటను జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో డి సి డి అధ్యక్షులు గాజంగి నందయ్య,ఏ మ్ సి చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి,మాజీ మున్సిపల్ ఛైర్మన్ గిరి నాగభూషణం,సీనియర్ నాయకులు సమిండ్ల శ్రీనివాస్,పురుషోత్తం రావు,కౌన్సిలర్ లు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కేబినెట్ నిర్ణయంపై డీటీఎఫ్ ఆగ్రహం.



**అర్జున్ సమాచారం మంచిర్యాల జిల్లా ప్రతినిధి :**

ఉపాధ్యాయులకు అల్పాహారం, భోజనం పెట్టాలనే కేబినెట్ నిర్ణయం హాస్యాస్పదమని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పోలాస సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మోతే జయకృష్ణ విమర్శించారు. ఈ జీవోను వెంటనే రద్దు చేయాలన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమంపై అంత ప్రేమ ఉంటే.. కాలయాపన చేయకుండా 6 డీఏలను, నూతన పీఆర్సీని ఎందుకు ప్రకటించడం లేదని ప్రభుత్వాన్ని నిలదీశారు. పెండింగ్ లో ఉన్నా 6 డి ఏ లు,పి ఆర్ సి లాంటివి అడిగితె అల్పాహారం, మధ్యాహ్నం భోజనం ప్రకటించడం ప్రజల లోకి తప్పుడు సంకేతాలను పంపుతుంది అన్నారు. ఈ పథకం వల్ల అయ్యే నిధులతో మధ్యాహ్న భోజన కార్మికులకు గౌరవ వేతనాన్ని పెంచాలని, పిల్లలకు ఇచ్చే స్లాబ్ రేట్లు పెంచి మధ్యాహ్న భోజన నాణ్యతను పెంచాలని డిమాండ్ చేశారు.

# ఇన్‌స్టాగ్రామ్‌పై కేంద్రం సీరియస్

**న్యూఢిల్లీ:**

వాట్సాప్ యూజర్ నేమ్ వివాదంతో సతమతమవుతున్న మెటా సంస్థకు కేంద్రం మరోసారి షాక్ ఇచ్చింది. బాలల లైంగిక వేధింపుల విషయాలను, అశ్లీల కంటెంట్‌ను ప్రోత్సహించే విధంగా ఇన్‌స్టాగ్రామ్ వేదికపై వస్తున్న కొన్ని ప్రకటనలపై కేంద్ర ఐటి, సమాచార సాంకేతిక శాఖమంత్రి అశ్విని వైష్ణవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అశ్లీల కంటెంట్‌పై తగిన వివరణ ఇచ్చేందుకు గాను మెటా సంస్థకు వెంటనే సమన్లు జారీ చేయాలని ఆయన తన మంత్రిత్వ శాఖలోని ఉన్నతాధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఒక్క వారంలోనే మెటా సంస్థపై చర్యలు తీసుకోవడం ఇది రెండోసారి కావడం గమనార్హం.ఇంతకుముందు గత బుధవారం రోజున వాట్సాప్ సంస్థ తీసుకురావాలని యోచిస్తున్న సరికొత్త యూజర్‌నేమ్ ఫీచర్‌పై కూడా కేంద్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేస్తూ నోటీసులు పంపింది. ఈ కొత్త సాంకేతిక మార్పు వల్ల దేశంలో ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లు, ప్రముఖుల పేర్లతో మోసాలు భారీగా పెరుగుతాయని ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది.

Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthami-nagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.